కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 26 అక్టోబర్ 2025 | 16 పేజీలు






క్రమం తప్పకుండా సదరం
## శిబిరాలు నిర్వహించాలి

మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ దవాఖానల్లో నిర్ధారణ పరీక్షల కేంద్రాల్లో వసతులు కల్పించాలి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

2లో



సూసైడ్ నోట్

మృతుడు వడ్లకొండ లక్ష్మీరాజం (ఫైల్)

2లో

టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి నిండు
# ప్రాణం బలి

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారుల పుణ్యమా అని నిండు ప్రాణం బలవన్మరణానికి పాల్పడిన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. నగరంలోని లక్ష్మీనగర్‌కు చెందిన వడ్లకొండ లక్ష్మీరాజాం శనివారం ఉదయం ఇంట్లో క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు.తన మరణానికి పక్కింటి వారి వేధింపులతో పాటు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలే కారణమని అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**అనుయాయులకు అనుకూలంగా చేసిన అధికారులు.. వేదింపులు భరించలేక బాధితుని ఆత్మహత్య..**
**సూసైడ్ నోట్‌కు న్యాయం జరిగేనా..?**



2లో

# అక్రమంగా ఇసుక రవాణా

శాండ్ బజార్లో తగ్గిన ఇసుక విక్రయాలు.. గోదావరి పరివాహ ప్రాంతాల నుండి రోజు రోజు ఇసుక అక్రమ రవాణా.. 50 రోజులలో 8 లక్షల వరకు మాత్రమే ఇసుక అమ్మకం.. 15 లక్షలు పెట్టి మిషన్లు కొనుగోలు.. భూమి అద్దె సిబ్బంది వేతనాలు 20 లక్షల ఖర్చు.. భారం కానున్న శాండు బజార్ నిర్వహణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గోదావరి పరివాహ ప్రాంతాల నుండి ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ అవసరం ఉన్నవారికి తక్కువ ధరలకే విక్రయిస్తూ మూడు పువ్వులు ఆరుకాయలుగా ఇసుక వ్యాపార చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండు సమీపంలో గల శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఆవరణలో గత నెల 9న ఇసుక బజార్ ఏర్పాటు చేసినారు. జిల్లా కేంద్రంలో ఇసుక బజారు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనేకమార్లు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు సంబంధిత మంత్రికి అనేకమార్లు రేఖలు రాయడంతో పాటు ఓ కార్యక్రమానికి జగిత్యాల కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జగిత్యాలలో

మిగతా2లో..

ప్రైవేట్ అంబులెన్స్‌లను
## తీసి వేయించిన వైద్యులు

**వార్త కథనానికి స్పందన**



16లో

# అక్రమంగా ఇసుక రవాణా

శాండ్ బజార్లో తగ్గిన ఇసుక విక్రయాలు

గోదావరి పరివాహ ప్రాంతాల నుండి

రోజు రోజు ఇసుక అక్రమ రవాణా

**50 రోజులలో 8 లక్షల వరకు మాత్రమే ఇసుక అమ్మకం**

**15 లక్షలు పెట్టి మిషన్లు కొనుగోలు**

**భూమి అద్దె సిబ్బంది వేతనాలు 20 లక్షల ఖర్చు**

భారం కానున్న ఇసుక షాండు బజార్ నిర్వహణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గోదావరి పరివాహ ప్రాంతాల నుండి ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ అవసరం ఉన్నవారికి తక్కువ ధరలకే విక్రయిస్తూ మూడు పువ్వులు ఆరుకాయలుగా  ఇసుక వ్యాపార చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండు సమీపంలో గల శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఆవరణలో గత నెల 9న ఇసుక బజార్ ఏర్పాటు చేసినారు. జిల్లా కేంద్రంలో ఇసుక బజారు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనేకమార్లు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు సంబంధిత మంత్రికి అనేకమార్లు రేఖలు రాయడంతో పాటు ఓ కార్యక్రమానికి జగిత్యాల కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జగిత్యాలలో ఇసుక బజారు ఏర్పాటు చేయాలని కలిసి వినతి పత్రం అందించడంతోపాటు ఇసుక జగిత్యాల జిల్లాలో ఎంత అవసరం ఉన్నాదో తెలిపి ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీనివాసరెడ్డిని కోరినాడు. దీంతో స్పందించిన ప్రభుత్వము జగిత్యాల లో సెప్టెంబర్ 9న శ్రీ రాజరాజేశ్వర దేవాలయ ఆవరణలో స్థలం అద్దెకు తీసుకొని ఇసుక బజారును మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.జగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపాన ఇసుక వనరులు నదులు, వాగులు అందుబాటులో లేకపోవుటతో, దూర ప్రాంతం నుండి ఇసుక రవాణా తరలింపు సమస్యలతో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా జగిత్యాల జిల్లా కేంద్రంలో సాండ్ బజార్ ఇసుక విక్రయ కేంద్రం ఏర్పాటు జిల్లా కలెక్టర్ ,టి జి మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికార యంత్రాంగ సహకారానికితోడు తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఎరవర్తి అనిల్ కుమార్ ప్రత్యేకమైన చొరవతో,2025 సెప్టెంబర్ 8 న  జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించినప్పటికీ,ఇసుక అమ్మకాల ధరలు సాధారణ వినియోగదారులకు, ఫర్ మెట్రిక్ టన్ 1400, ఇందిరమ్మ హౌసింగ్ ఎం. టి 1200 గా అమలు చేస్తుండటముతో, ఒక ట్రాక్టర్ లో 4 మెట్రిక్ టన్స్ మూమెంట్ చేయగలి గినచో కేవలం ఇసక ధర  14004.5600 కి తోడు జీఎస్టీ సర్వీస్ ఛార్జెస్ తో పాటు ప్రతి ట్రాక్టర్ ఇసుకకు 6000 నుండి 6500 కాస్ట్ అవుతుం డటము వినియోగదారులు ఆర్థికంగా భారంగా భావిస్తూ,అక్రమ రవాణాతో అందుబాటులోకి వచ్చే ఇసుక సాండ్ బజార్  ఇసుక కన్న తక్కువలో లభించడంతో ,సాండ్ బజార్ ఆరంభం నుండి నెల రోజులు గడుస్తున్నప్పటికి ఈ నెల రోజులలో దాదాపు కేవలం 500 మెట్రిక్ మాత్రమే విక్రయింపబ డుటతో ఈ నెల రోజులలో కేవలం 8 లక్షల రెవెన్యూ మాత్రమే జనరేట్ కావటంతో,బజార్ సాండ్ బజార్ నిర్వహణ, వినియోగదారులకు, అశించిన మేరకు సౌకర్యం అందింపచేయలేకపోతున్నామని భావించే పరిస్థితి ఏర్పడుతుందని ఈ సాండ్ బజార్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్




ప్రత్యేకమైన చొరవ తీసుకొని, ఎండోమెంట్  స్థలం, సంవత్సరానికి 3లక్షల లీస్ అమోంట్  తో స్థల సేకరణతోపాటు,15లక్షల విలువతో  వైఇంగ్ మెషిన్ దాదాపు రూ.20లక్షల విలువతో ఇతర మోలిక సదుపాయాలు కల్పించినప్పటికీ, ఆశించిన ఫలితాలు వినియోగదారులు పొందలేక పోతున్నారని ఈ పరిస్థితులలో  సాండ్ బజార్  నిర్వహణ సమస్యాత్మకంగా మారుతుండటముతో, కొనసాగింపునకు మొదటి అంశంగా, ఇసుక,  సేల్ ప్రైస్  వినియోగదారునికి అందుబాటులోకి వచ్చేవిధంగా ప్రస్తుతము అమలు చేస్తున్న, సాధారణ వినియోగదారులకు అందిస్తున్న  ఒక మెట్రిక్ టన్ 1400 నుండి రూ.1200 లకు తగ్గింపు చేసేవిధంగా, ఇందిరమ్మ వినియోగదా రులకు, 1200 నుండి 1000కి అందింపచేసే విధంగా, ఇట్టి ఇసుక సేల్ ప్రైస్  తగ్గింపుతోపాటు జగిత్యాల పట్టణానికి టిప్పర్ల  ద్వారా అక్రమ రవాణా చేస్తున్న వారిని అరికట్టి సాండ్ బజార్ లో ఇసుక సేల్ ప్రైస్ తగ్గింపునకు తగు చర్యలు తీసుకొనగలరని మనవి. ఈ రాబోయే 6 మాసాలు, నిర్మాణా నికి అనువైన సమయంకావడంతో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుంటే ఎక్కువ అవసరం ఉన్నవారికి ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉండదుజగిత్యాల జిల్లా కేంద్రం సాండ్ బజార్ లో వినియోగదారులకు ఇసుక తక్కువ రేటుకు అందజేయడంతో పాటు అక్రమ ఇసుకను అరికట్టాలని రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ అనిల్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ రాశారు. కాగా ప్రతిరోజు రాత్రి సమయంలో గోదావరి పరివాహ ప్రాంతమైన ధర్మపురి రాయపట్నం ఇబ్రహీంపట్నం మల్లాపూర్, కోటిలింగాల ప్రజల ప్రాంతాల నుండి  అక్రమంగా ఇసుక తరలిస్తూ తక్కువ రేట్ కె విక్రయాలు జరుపుతు న్నారు. సాండ్ బజార్లో ఒక ట్రాక్టర్ ఇసుక 5600 జీఎస్టీ కలుపుకొని 6000 వరకు ఖర్చుకాగా అక్రమంగా రవాణా చేస్తూ విక్రయిస్తున్న వారు 3000 నుండి 4వేల రూపాయి విక్రయాలు చేయడంతో ఇంటి వద్దకు తెచ్చి పోయడంతో అవసరం ఉన్నవారు అక్రమంగా తెస్తున్న వ్యక్తుల వద్దనే ఇసుక కొనుగోలు చేస్తున్నారు. దీంతో సాండ్ బజార్లో ఇసుక కొనుగోలు చేయడానికి ఎవరు ఆసక్తి చూపడం లేదు. సాండ్ బజార్లో ఇసుక టన్నుకు 1200 చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లకు 1000 చేయాలని పలువురు కోరుతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు  గోదావరి పరివాహ ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ విక్రయాలు చేయడం అరికట్టాలని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్లో విక్రయాలు చేస్తున్న ఇసుక టన్నుకు 1200 వరకే విక్రయాలు చేయాలని దీంతో వినియోగదారులు ఆర్థికంగా  నష్టం జరగదని జిల్లా ప్రజలు కోరుతున్నారు

# టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి నిండు ప్రాణం బలి

అనుయాయులకు అనుకూలంగా చేసిన అధికారులు

వేదింపులు భరించలేక బాధితుని ఆత్మహత్య

సూసైడ్ నోట్‌కు న్యాయం జరిగేనా..?

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారుల పుణ్యమా అని నిండు ప్రాణం బలవన్మరణానికి పాల్పడిన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. నగరంలోని లక్ష్మీనగర్ కు చెందిన వడ్లకొండ లక్ష్మీరాజాం శనివారం ఉదయం ఇంట్లో క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు.తన మరణానికి పక్కింటి వారి వేధింపులతో పాటు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలే కారణమని అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రూపాయి రూపాయి కూడా పెట్టి కట్టుకున్న ఇల్లును తర్వాత నిర్మించుకున్న పక్కింటి వారు ఫిర్యాదుతో మున్సిపల్ అధికారులు తన ఇల్లును కూలగోట్టడంతో మనస్థాపానికి గురైన లక్ష్మీరాజాం ఆత్మహత్య చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నెలల తరబడి అధికారుల చుట్టూ తిరిగి ఫలితం లేకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు సూసైడ్ నోట్ లో పేర్కొన్న విషయంపై కుటుంబ సభ్యులను కదిలించగా వారి ఆవేదనను వివరించారు. ఇల్లు కట్టుకున్న తర్వాత కొన్ని రోజులకు తమ పక్కనే ఇల్లు నిర్మించుకున్న వ్యక్తి తమ నిర్మాణంపై ఫిర్యాదు చేయడంతో మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చి వేధింపులకు గురి చేశారని పేర్కొన్నారు. మానేరు సుదర్శన్ అతని కుటుంబ సభ్యులు తన తర్వాత ఇల్లు నిర్మించుకొని నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మించినట్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసు ఇచ్చి నిర్మాణం కూల్చి వేశారని తెలిపారు.

**ఒకే పిర్యాదుపై చర్యలు:**

సుదర్శన్ ఇంటి నిర్మాణం చేసేటప్పుడే లక్ష్మీరాజం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా అతని నిర్మాణంపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదని బాధితుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.కానీ సుదర్శన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ నిర్మాణాన్ని కూల్చివేసి నష్టం కలిగించారని ఆరోపించారు. ఎక్కడా లేని విధంగా తర్వాత నిర్మించుకున్న  ఇల్లుకు నిబంధనల పేరిట అంతకు ముందు నిర్మించిన ఇల్లును కులగొట్టిన దాఖలాలు కరీంనగర్ కార్పొరేషన్ లోనే చోటు చేసుకుందని బాధితులు వాపోతున్నారు. దీనికి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలోని వేణు, సయ్యద్ ఖాదర్, సిబ్బందితోపాటు దుద్దేల శ్రీధర్ అనే నాయకుడు ఇబ్బందులకు గురి చేసినట్లు ఫిర్యాదులో బాధితుని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మానేరు సుదర్శన్ అతని కుటుంబ సభ్యులు సరోజ, రాకేష్, భవానిలతోపాటు, మున్సిపల్ ఏసిపి వేణు, సయ్యద్ ఖాదర్ లపై చర్య తీసుకోవాలని మృతుని భార్య శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రెస్ నోట్ రిలీజ్ చేసిన మున్సిపల్:**

తమదేమీ తప్పు లేదు నియమ నిబంధనలు,కోర్టు ఆదేశాల మేరకు మాత్రమే నిర్మాణం కూల్చివేయడం జరిగిందని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ విషయంపై కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వివరణ కోరేందుకు ప్రభాతవార్త ఫోన్ లో సంప్రదిస్తే స్పందించలేదు..మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ సిటీ ప్లానర్ ను ప్రభాతవార్త ఫోన్ లో సంప్రదిస్తే కోర్టు ఆదేశాలు అమలు చేశాము అని సమాధానము ఇచ్చారు...

## క్రమం తప్పకుండా సదరం
# శిబిరాలు నిర్వహించాలి

స్లాట్ బుక్ చేసుకున్న వారు వచ్చేలా సమాచారం చేరవేయాలి

అర్హులకు సదరం సర్టిఫికెట్ అందించాలి

మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ దవాఖానల్లో

నిర్ధారణ పరీక్షల కేంద్రాల్లో వసతులు కల్పించాలి

సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం

హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ కార్డుల జారీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాల వారీగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు.సెర్ప్ సీఈవో మాట్లాడుతూ సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. అర్హులైన వారికే సదరం సర్టిఫికెట్ అందించేలా చూడాలని ఆదేశించారు. అన్ని వైద్య కళాశాలలు, దవాఖానల్లో వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించుకోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటవెంటనే నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వైకల్య నిర్ధారణ పరీక్షలు, యూడీ ఐడీ కార్డుల జారీలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మొదటి స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా రెండో స్థానంలో ఉందని తెలిపారు. జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తాం..ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వైకల్య నిర్ధారణ పరీక్షల కేంద్రాల్లో వసతులు కల్పిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ తెలిపారు. శిబిరాల సమాచారం దరఖాస్తు చేరవేస్తామని వివరించారు. అప్లికేషన్లు పెండింగ్ లో లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డీపీఎం వంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య

**కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని  ఐకేపి, ప్యాక్స్ ఆధ్వర్యంలో పల్లిమక్త, ధర్మారం,రామన్నపేట ,మల్కపేట, మర్తన పేట, నాగారం గ్రామాల్లో  ఐకేపి, ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ వరలక్ష్మి తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎటువంటి దళారుల మోసపూరిత చర్యలకు లోనుకాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచిం చారు.రైతుల కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం వారికి న్యాయమైన మద్దతు ధర చెల్లించేలా చర్యలు చేపట్టిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ శాతం, చెల్లింపులు పూర్తిగా పారదర్శ కంగా నిర్వహిం చబడతాయని పేర్కొన్నారు. రైతులు సహకరించాలని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా మార్కెట్ కమిటీకి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేదికారి శ్రీనివాస్, ఏపీవో సరస్వతి, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, నాయిని ప్రభాకర్ రెడ్డి,నాగభూషణం, నాయకులు కర్రోళ్ళ భాస్కర్, ఇప్ప రాములు, కుంట శ్రీనివాస్ పాకాల వినయ్ గౌడ్, జగిడి బాపురెడ్డి, అతికం శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఉపసర్పంచ్ అనిల్,ఎదురుగట్ల అంజయ్య పాల్గొన్నారు.



# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీ.ఈ.ఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో....జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.వో హకీమ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హార్వెస్టర్ యజమానులకు వరి కోతలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

**బీర్ పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రైతువేదిక లో మండల వ్యవసాయ అధికారి ఎన్ తిరుపతి ఆధ్వర్యంలో వానాకాలం వరి పంట కోతలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ..హార్వెస్టర్ యజమాను లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఓ,హార్వెస్టరూ యజమానులకు వడ్లు ఎఫ్.ఏ.క్యు నాణ్యత ప్రమాణాలు రావాలంటే హార్వెస్టర్ లో ఏమేమి టెక్నికల్ సెట్టింగ్ లు చేయాలో , ఫ్యాన్ స్పీడ్ గురించి, ఆర్.పి.ఏం గురించి ఇతర అంశాల గురించి వివరంగా వివరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎంపిడిఓ భీమేశ్ హార్వెస్టరూ యజమానులకు పంట కోసేటపుడు వ్యవసాయ అధికారులు చెప్పిన సాంకేతిక సలహాలు ,సూచనలు పాటించి నాణ్యమైన వడ్లు వచ్చేలా రైతులకు తూర్పార పట్టే ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లో మండల మండల ఏ.ఓ తిరుపతి,ఎంపిడిఓ భీమేష్ ,ఏ ఈ ఓ లు అయ్యోరీ వినోద్, వడ్లూరి శిరీమరియు వివిధ గ్రామాల హార్వెస్టర్ యజమానులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో నిషేధిత గంజాయి విక్రయం

**-ఇద్దరు యువకుల అరెస్ట్**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



ప్రభుత్వ నిషేధిత గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్‌లు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం ప్రకారం అక్రమంగా గంజాయి అమ్ముతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు అక్టోబర్ 24న రాత్రి సమయంలో కొడిమ్యాల గ్రామ శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఎస్ఐ సందీప్ తమ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో చర్ల రఘురాం అలియాస్ లక్కీ (21), శనివారం పేట గ్రామం, గుమ్మడి దారి ఆదిత్య (19), కొడిమ్యాల గ్రామం నివాసులను పట్టుకొని వారిద్దరి వద్ద నుండి 70 గ్రాముల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. విచారణలో రఘురాం మహారాష్ట్ర రాష్ట్రంలోని బల్లార్ష పట్టణంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారని, ఈ ఘటనపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేరం చేస్తే శిక్ష తప్పదు

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**-ఈ సంవత్సరంలో న్యాయస్థానాల్లో కేసుల్లో 92 మందికి జైలు శిక్షలు, జరిమానాలు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



నేర నియంత్రణలో, న్యాయస్థానాలలో న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఈ సంవత్సరం (జనవరి నుండి అక్టోబర్ వరకు) కాలంలో, జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో 83 కేసుల్లో తీర్పులు వెలువడగా, వాటిలో 92 మంది నేరస్తులకు జైలు శిక్షలు మరియు జరిమానాలు విధించబడ్డాయని ఎస్పీ అశోక్ కుమార్ వివరించారు.న్యాయస్థానాల ద్వారా విధించబడిన జైలు శిక్షల వివరాలుహత్య కేసు లో 20 మంది నిందితులకు జీవిత జీవిత ఖైదు..వివిధ కేసుల్లో జైలు శిక్షల వివరాలు ఇలా ఉన్నాయి20 సంవత్సరాల జైలు శిక్ష 05 మంది నిందితులు. 10 సంవత్సరాల జైలు శిక్ష 05 మంది నిందితులు.7 సంవత్సరాల జైలు శిక్ష 09 మంది నిందితులు.5 సంవత్సరాల జైలు శిక్ష 03 మంది నిందితులు.4 సంవత్సరాల జైలు శిక్ష 01మంది నిందితులు.3 సంవత్సరాల జైలు శిక్ష 08 మంది నిందితులు.2 సంవత్సరాల జైలు శిక్ష 09 మంది నిందితులు.1 సంవత్సరాల జైలు శిక్ష 06 మంది నిందితులు. సంవత్సరం లోపు 26 మంది నిందితులను జైలుకు పంపించారు.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూసమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేస్తున్నాం. క్షణికావేశంలో చేసిన నేరాలకైనా న్యాయశిక్ష తప్పదు. అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలి," అని అన్నారు.జిల్లాలో మహిళలపై నేరాలు, మద్యం, గంజాయి, దొంగతనాలు, మోసపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ప్రాసిక్యూషన్ అధికారులు, సీఐలు, ఎస్‌ఐలు, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా కేసుల పురోగతిని సమీక్షిస్తూ, తీర్పులు శిక్షల రూపంలో రావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసుల పట్ల నమ్మకం ఉంచి చట్టం పాటించేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

## భూవివాదంలో నాయకుల పరస్పర దాడి

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతంలో స్థల వివాదంలో ఇద్దరు నాయకులు దాడి చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతంలో చింతల వాడ, బీసీ కాలనీలో పేదలకు ప్రభుత్వం గతంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేసింది. ఇట్టి స్థలాల్లో కొందరు ఇండ్లు నిర్మించుకోగా మరికొందరు ఖాళీగా వదిలివేశారు. ఈ క్రమంలో ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులు వారికి కేటాయించిన భూములను చదివి చేసుకొని హద్దులు కేటాయించుకోనేందుకు మాజీ కౌన్సిలర్ పేర్ల సత్యంతో స్థలం వద్దకు చేరుకోగా, ఆ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ భర్త సదుల వెంకటస్వామి సైతం ఆ స్థలం వద్దకు వెళ్లాడు. అట్టి భూముల హద్దుల విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చెలరేగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్కు వచ్చి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఇద్దరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపంతో ఆత్మహత్య

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



గత రెండున్నర సంవత్సరాలుగా తన భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెందిన గోదావరి ఖని మార్కండేయకాలనీకి చెందిన గంధం రాంకీ (29) ఈ నెల 20న పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని కరీంనగర్‌లోని ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా శుక్రవారం పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ పి.రాజయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అజాగ్రత్తతో ప్రాణాపాయం

**-బస్సును ఢీకొని గాయపడ్డ యువకుడు**






**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గల హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద బొల్లంచెరువు గ్రామానికి చెందిన కుంచెపు రాజు తండ్రి రాజయ్య అను యువకుడు శనివారం రోజున సుమారు నాలుగు గంటల 30 నిమిషాల సమయంలో తన ద్విచక్రవాహనం ఏపీ15ఏఐ2415 పైన రోడ్డుపై అతి వేగంగా అజాగ్రత్తతో రావడంతో అటుగా వెళుతున్న వేములవాడ డిపో ఆర్టీసీ బస్సు టిజి 23 జెడ్ 0026 కి ఢీకొని తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇట్టి ప్రమాదంపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని చౌలమద్ది గ్రామంలో ఇంటి నిర్మాణ స్థలం విషయంలో కనక మమత,నిఖిల్,సుద్దాల శంకర్,గుండంపల్లి విజయ లపై దాడికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన సుద్దాల సంజీవ్,సుద్దాల జగన్ లపై కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ శనివారం తెలిపారు.కాగా కనక మమత ఇంటి నిర్మాణ పనులు సంజీవ్,జగన్ లు అడ్డుకోవడమే గాక,దాడి చేశారని మమత పిర్యాదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## జూదరుల అరెస్ట్

**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి మండలం,నేరెళ్ల గ్రామంలో పేకాట స్థావరంపై శుక్రవారం రాత్రి జగిత్యాల కు చెందిన పోలీసులు దాడి చేసి, పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి ఉన్నాయి. నేరెళ్ల గ్రామంలో పేకాట ఆడు తున్నట్టు సమాచారం అందడంతో జగిత్యాల కు చెందిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకొని వారి నుండి రూ.1.16 లక్షలు నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సదరు జూదరులపై కేసు నమోదు చేసినట్టు వారు తెలిపారు.

## వ్యవసాయ బావి లో దూకి మహిళ ఆత్మహత్య

**సారంగాపూర్ ప్రభాత వార్త :**

సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన గాజెంగి జమున 60సంవత్సరాలు, అనునామే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, తన పెద్ద కూతురు కు పెళ్లి అయి 6 నెలలకే విడాకులు కావడం తో,తీవ్ర మానసిక శోభకు గురై జీవితంపై మనస్తాపం చెంది శనివారం ఉదయం సమయంలో గ్రామంలో ని ఒక వ్యవసాయ బావిలో తనకు తానుగా దూకి చనిపోయినట్లు ఆమె కుమారుడు గాజెంగి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుమండల ఎస్సై. పి.గీత తెలిపారు



## పిఆర్బియం పోలీస్ కళాకారుల బృందం

కోరుట్ల, ప్రభాతవార్త :
పట్టణంలోని పిఆర్బియం జూనియర్ కళాశాల జిల్లా ఎస్ అశోక్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం, సైబర్ నేరాల, ట్రాఫిక్ నియయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో మార్పు వచ్చేందుకు కృషిచేసిన పోలీస్ కళాబృందం, కోరుట్ల సీఐ సురేష్ బాబు ఎస్ఐ చిరంజీవిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## భాయ్ దూజ్ కార్యక్రమం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :
కల్లూరు గ్రామ శివారులోని ప్రెస్టేజ్ వెంచర్ లో బ్రహ్మ కుమారీస్ కోరుట్ల శాఖ నిర్వాహకురాలు బీకే రాజేశ్వరి ఆధ్వర్యంలో శనివారం "భాయ్ దూజ్ కార్యక్రమం" నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి సరోవర్, హైదరాబాద్




తీరీ రామకృష్ణ మాట్లాడుతూ మానవుని నిత్య జీవితంలో అవసరమైన ఏకాంతం, కృతజ్ఞతాభావం, భగవద్గీత యొక్క ముఖ్య సారము అయిన మన్మనాభవ, యోగం, రాజయోగం, ఇలా కొన్ని ముఖ్యమైన విషయాల గురించి వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు, ఈశ్వరీయ బ్రహ్మకుమారిస్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :
కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ గౌస్ రెహ్మాన్ వ్యక్తిగత పనుల నిమిత్తం మూడు నెలలు అమెరికా పర్యటన ముగించుకొని శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ప్రిన్సిపల్ ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పీఓ గంగా ప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్, నటరాజన్, హబీబ్, శ్రీనివాస్, సంజీవ్, ప్రశాంత్, వంశీ, రాజు, శిరీష్, సుబ్రహ్మణ్యం, షేక్ ఫాతిమా, సంధ్య, స్వరూప, వసుధ, షాహిద్, సాదిక్, ఫిరోజ్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## సిపిఐ నేతలపై వ్యక్తిగత దూషణ విమర్శలను ఖండన

కోరుట్ల, ప్రభాతవార్త :
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా నాయకత్వాన్ని కించపరిచే విధంగా కొందరు మతోన్మాదులు వ్యక్తిగత విమర్శలను సిపిఐ పట్టణ కమిటీ జిల్లా ఏఐటియుసి ఖండిస్తు ఏమైనా ఆధారాలు ఉంటే ప్రజా కోర్టు పెట్టండి లేదంటే పరువు నష్ట దావా వేస్తామని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. పట్టణంలోని సి ప్రభాకర్ భవన్లో శనివారం రోజున సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో శనివారం జరిగింది. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పత్రికలలో ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ నాయకులు తప్పుతోవ పట్టించుటకు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తుంటారని దానిని రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేని వారు వ్యక్తిగత దూషణ విమర్శలు చేస్తూ మా నాయకత్వాన్ని సిపిఐ పార్టీని భజన చేసే విధంగా పోస్ట్ పెట్టడం సరికాదన్నారు. పూర్తి ఆధారాలు నిజ నిజాలు తెలుసుకోకుండా విమర్శ చేస్తే రానున్న రోజులలో మిమ్మల్ని రాజకీయ సన్యాసులు చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న పాత కోర్టు భవనం సి ప్రభాకర్ స్మారక గ్రంథాల కమిటీ కార్యవర్గం పేరున రిజిస్టర్ చేసిందన్నారు. ఈ ఆస్తి ఎవరి సొంత పేరున ఎలాంటి ఆధారాలు లేవు ఈ లైబ్రరీ స్వచ్ఛందంగా పాఠకులు మేధావులు ఉచిత కోచింగ్ నిర్వాణ జరిగి అనేకమంది ఉద్యోగాలు సంపాదించుకునే బండారం అన్నారు. రాజకీయాన్ని రాజకీయంగా ఎదుర్కోవాలి లేనియెడల ప్రజాకోర్ట్ లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, జిల్లా నేతలు మునుగోరి హనుమంతు, ఎండి మోలానా, ఎండి ముక్రం, ఎండి సమీర్, ఎన్నం రాధా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దాసరి ప్రశాంత్ జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త:
ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ఘనంగా



నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు అనంతరం కేక్ కట్ చేసి ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దాసరి ప్రశాంత్ అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండేటి మధుయాదవ్, బినవేణి పర్వరాములు,యువ నాయకులు గడ్డం అజయ్, పిట్టల అరుణ్,గడ్డం శ్యామ్,పూసల సుమన్,గుండేటి అరవింద్,అంబాల కుమార్, నూతాల శ్రావణ్,చెరుకు సాగర్,గ్యారవేణి మహేష్, మెరుగు మణికంఠ,పూసల శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారునికి ఘన నివాళులు.

ఓదెల ,ప్రభాతవార్త:
ఓదెల మండలం కొమిరె గ్రామానికి చెందిన సీనియర్ ఉద్యమకారుడు జక్కుల మల్లయ్య దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ మల్లయ్య మరణం ఉద్యమకారుల పోరానికి తీరనిలోటని అంతేకాకుండా గతంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జక్కుల మల్లయ్య కూతురు ఆత్మహత్య చేసుకోవడం జరిగినది మల్లయ్య కుమారుడు జక్కుల తిరుపతికి మనోధైర్యం కల్పించి ఉద్యమకారుల ఫోరం అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి అధ్యక్షులు ఆల శ్రీనివాస్ రెడ్డి ఇట్టవేణి ఎల్లయ్య కొత్తిరెడ్డి మల్లారెడ్డి పలకల కరుణాకర్ రెడ్డి జక్కుల తిరుపతి చిన్నవేణి మొండయ్య కందుల సదాశివ్

# కోరుట్ల వార్త

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా క్రొవ్వత్తుల ర్యాలీ

మేడిపల్లి, ప్రభాతవార్త :
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల ఆశయస్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజానికి సేవ చెయ్యాలని పేర్కొన్నారు. వారి త్యాగాలు ముందు తరాల వారికి మార్గదర్శకంగా నిలు స్తాయని, వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణికి ప్రమాదం ముంచుకొచ్చింది

### ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండ రాం సింగరేణి కార్మిక సంఘాల

### రౌండ్ టేబుల్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:
150 ఏళ్లుగా చరిత్ర కలిగిన సింగరేణి సంస్థకు ప్రమాదం ముంచుకొచ్చిందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండ రాం, సింగరేణి కార్మిక సంఘాల నాయకులు టి.శ్రీనివాస్, మాదాసు రామ్మూర్తి, కామెర గట్టయ్య, రత్నాకర్ రావు, రాజమోళి, కె.విశ్వనాథ్, రాములు, తోకల రమేష్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సింగరేణి కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఐ.కృష్ణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనులు అమ్మకాలకు పెట్టడం ద్వారా కొత్త గనులు తీయకుండా అడ్డుపడటం ద్వారా సింగరేణి మనుగడ లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని, లాభాలతో నడుస్తున్న సింగరేణి సంస్థకు కొత్త బావులు తీయడానికి, ఉద్యోగాలు, ఉపాధిని కల్పించడానికి అడ్డమేమిటని ప్రశ్నించారు. సింగరేణిని రక్షించుకునేందుకు, కార్మికుల హక్కులను కాపాడేందుకు, కొత్త ఉద్యోగాలను సాధించుకునేందుకు, కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ వేతనాలు అమలు చేసేందుకు, వారి వెట్టి చాకిరిని నిలుపుదల చేసేందుకు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సింగరేణిని రక్షించుకునేందుకు కార్మికులు ఐక్య ఉద్యమానికి సిద్ధం కావాలని, కోల్‌బెల్ట్ ప్రాంత శాసనసభ్యులు సింగరేణి సంస్థను బ్రతికించుకునేందుకు ముందుకు రావాలని, సింగరేణిని బ్రతికించుకోవడం కోసం కార్మికులకే కాకుండా మాజీ కార్మికులు, గోదావరి ప్రాంతంలో ఉన్న ప్రజానీకం, తెలంగాణ ప్రజలు సింగరేణి బచావో ఉద్యమంలో పాల్గొనాలని, ప్రజలందరూ ఏకం చేసేందుకు కార్మికసంఘాలు రాజకీయాల కతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో జే.సీతారామయ్య, నీరటి రాజయ్య, రత్నకుమార్, మణిరాంసింగ్, కులు కుమారస్వామి, తోకల రమేష్, నరేష్, బ్రహ్మానందం, మహేందర్, మేకల రామన్న, మల్లేష్, పోతుల కృష్ణ, ప్రసాద్, టి.శ్రీనివాస్ తదితరులున్నారు.





కందుల అశోక్ పటేల్ పెద్దిరెడ్డి సంపత్ రెడ్డి జక్కుల రమేష్ తొట్ల రాములు ఉడుత రాజయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

# నింగికెగసిన అమరత్వం...

**- నేల కూలిన నెత్తుటి ధారల సజీవ సాక్ష్యం...**

**- అతి పెద్దదైన అమరవీరుల స్తూపం ఆవిష్కరణ జరిగి నేటికి 35 ఏళ్లు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



బిడ్డలారా మీరొడ్డిన నెత్తుటిని... ఇంకనివ్వం నేలలోనా.... పరిచినది పంచే కాదు... కడుపు కోత పేగులురా... అంటూ హుస్నాబాద్‌లో నిర్మించిన ఆసియాలో అతిపెద్ద అమరవీరుల స్తూపానికి నేటికి 35 ఏళ్లు... 35 సంవత్సరాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటే ఈ ప్రాంత ప్రజలు మరవలేని రోజు నాటి పీపుల్స్ వార్. నేటి మావోయిస్టు పార్టీ ఉద్యమ చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు... హుస్నాబాద్ ఎర్రజెండాలతో ఎరుపెక్కిన రోజు.... వేలాది గొంతుకలు ఒక్కటై అమరులకు జోహార్లు... విప్లవ వీరులకు జోహార్లు... అంటూ దిక్కులు పిక్కటిల్లెలా నినాదించిన రోజు... సమసమాజ స్థాపనే ధ్యేయంగా, పెత్తందారి, భూస్వామ్య వర్గాల కబంధ హస్తాల నుంచి పీడిత ప్రజల విముక్తి కోసం, నమ్ముకున్న విప్లవ బాటలో కడదాకా నడిచి అసువులు బాసిన అమరుల స్మారకార్థం నిర్మించిన నెత్తుటి ధారల సజీవ సాక్ష్యం ఆవిష్కరించబడిన రోజు... అదే 1990 అక్టోబరు 25. చైనాలోని తియన్మాన్‌స్క్వేర్ తర్వాత హుస్నాబాద్‌లో పీపుల్స్ వార్ నిర్మించిన ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద అమరవీరుల స్మారక స్థూపాన్ని ఇదే రోజున ఆవిష్కరించారు.

**- 88 అడుగుల ఎత్తులో స్మారక స్తూపం...**

పీపుల్స్ వార్ ఉద్యమ ఆటుపోట్లకు సాక్షిగా నిలుస్తుందని భావించి నక్సలెట్లు ఈ అమరవీరుల స్తూపం నిర్మించారు. కానీ ఇది శత్రువు కంటిలో నలుసుగా మారి 10 సంవత్సరాల కాలంలోనే ఈ స్తూపం నేల మట్టమయింది. కూలిన శిథిలాల వద్దకు వెళితే తెలియని భావోద్వేగం. గౌరవంతో కూడిన భయం. చెట్టంత కొడుకును పోగొట్టుకున్న ఆందోళన గోచరిస్తుంది. 1989 నుంచి ఏడాది పాటు అప్పటి పీపుల్స్ వార్ ప్రతినిధులు, సానుభూతిపరులు, మిలిటెంట్లు, రైతులు, కూలీలు గ్రామాల్లో తిరుగుతూ పైసాపైసా కూడబెట్టి 1972-89 మధ్యకాలంలో రాజ్యం జరిపిన ఎదురుకాల్పుల్లో అమరులైన 88 మంది పీపుల్స్ వార్ అమరవీరుల స్మారకార్థం హుస్నాబాద్‌లోని అక్కన్నపేట రోడ్డులోని ఎత్తైన ప్రదేశంలో 88 అడుగుల ఎత్తుతో స్మారక స్థూపాన్ని నిర్మించారు. అప్పటి పీపుల్స్ వార్ జిల్లా కార్యదర్శి సందేవేని రాజమౌళి అలియాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ స్తూపాన్ని నిర్మించారు.

**- నిర్మాణం...**

రూ. 12 లక్షలతో రాజస్థాన్ నుంచి నల్ల గ్రానైట్ రాయిని తెప్పించి నిర్మాణం చేశారు. 110 కిలోల బరువు కలిగిన భారీ ఆకారంలో సుత్తి కొడవలి చేయించి స్తూపం పైన ఉంచారు. నల్లటి స్తూపం పైన ఎర్రటి సుత్తికొడవలి మరింత ఆకర్షణగా నిలిచింది. ఈ నిర్మాణంలో బిడ్డలను పోగొట్టుకున్న తల్లులు, రైతులు, కూలీలు భాగస్వాములై అమరత్వం నింగికెగసేలా స్థూపాన్ని తీర్చిదిద్దారు. 1989 నుంచి సంవత్సరం పాటు ఈ ప్రదేశం విప్లవ గీతాలు, పనితో పాట, సామూహిక భోజనాలు, ప్రజా కోర్టులతో నిత్యం సందడిగా ఉండేది. ఈ స్తూప నిర్మాణంలో హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామానికి చెందిన బొమ్మగాని నారాయణ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. 88 మంది అమరుల పేర్లను స్తూపం కింది భాగంలో చెక్కించారు. ఈ నిర్మాణం జరుగుతున్న సమయంలో అప్పటి ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు కల్పించినా దానిని ఎదుర్కొని నిర్మించారు.

**- అధికారుల కిడ్నాప్...**

స్తూప ఆవిష్కరణకు ప్రభుత్వం అభ్యంతరం తెలపడంతో అప్పుడు ఇక్కడ పని చేస్తున్న వయోజన విద్య ప్రాజెక్టు అధికారి శేషుకుమార్, ఏఈ బాల్‌లింగారెడ్డి, ఎమ్మార్వో రాజమౌళి ని కిడ్నాప్ చేసి ఆవిష్కరణకు ఆటంకం కల్పించొద్దని స్థానిక దళం డిమాండ్ చేసింది. దీంతో 25 అక్టోబరు 1990లో ఎర్రజెండా రెపరెపల మధ్య స్తూపావిష్కరణ జరిగింది. పోరుబాటలో అమరుడైన పులి రాములు, కిరణ్ తండ్రి పులి మల్లయ్య ఈ స్తూపాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ప్రజా యుద్ధనౌక గద్దర్, విప్లవ రచయితల సంఘం నాయకులు వరవర రావు, బాల గోపాల్, శ్రీమన్నారాయణలు హాజరై అమరవీరుల త్యాగాలను వివరించారు. అప్పటి నుంచి హుస్నాబాద్‌కు ఈ స్తూపం ఎంతో వన్నె తెచ్చింది. ఎంతో మంది పర్యాటకులను ఇక్కడికి రప్పించుకుంది. వేర్పాటు వాద సంస్థ అయిన జేకేఎల్ఎఫ్ నాయకుడు యాసీన్ మాలిక్ ఈ స్తూపాన్ని సందర్శించి పరవశించాడు. అనంతరం పీపుల్స్ వార్‌కు మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలతో అప్పుడు 180 మంది పై కేసులు పెట్టారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోవడంతో కేసును కొట్టి వేశారు.

**- 2000 సంవత్సరంలో కూల్చివేత...**

పీపుల్స్ వార్ ఉద్యమం తీవ్రమైన క్రమంలో 1991 డిసెంబర్ 19న అక్కన్నపేట మండలం రామవరం వద్ద పీపుల్స్ వార్ నక్సలైట్లు మందుపాతర పేల్చడంతో సిఐ యాదగిరి, ఎస్ఐ జాన్ విల్సన్‌లతో పాటు మరికొంత మంది మృతి చెందారు. అయితే ఎక్కడ వార్ ఘటనలకు పాల్పడిన ఈ స్తూపం మీదనే పగతీర్చుకునే వారు. అలా మూడుసార్లు దీనిని కూల్చివేసేందుకు యత్నించారు. దీంతో పాక్షికంగా దెబ్బతిన్నది. జనవరి 2000 సంవత్సరంలో హుస్నాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బొప్పరాజు లక్ష్మి కాంతరావు ఇంటిని పేల్చివేయడంతో గ్రీన్ టైగర్స్ పేరుతో స్తూపాన్ని డిటోనేటర్లు పెట్టి పూర్తిగా ధ్వంసం చేశారు. దీంతో స్తూపం నేల మట్టమైంది. నేల మట్టమైన శిథిలాలను ఈ ప్రాంత ప్రజలు తమ ఇండ్లలో ఉంచుకుని నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటారు. భౌతికంగా స్తూపం నేలమట్టమైనా భావితరాలకు ఈ శిథిలాలు అమరులైన వీరుల త్యాగాల చరిత్రను జ్ఞాపకం చేస్తూనే ఉంటాయి.

## ఘనంగా దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శనివారం బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మి నరసయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్ గౌడ్, పార్టీ మహిళా అధ్యక్షురాలు కొక్కుల వినోద, గౌడ సంఘం అధ్యక్షులు పల్లె రాములు గౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు జెల్ల కనకయ్య, కొమ్ముల మల్లయ్య, మూడపెల్లి భాలక్రిష్ణ, బొజ్జ పెద్దులు, బెదుగం లక్ష్మి నర్సయ్య, కల్లెపెల్లి లింగయ్య, కల్లెపెల్లి అంజయ్య, ఆషాడపు రవిందర్, సీపెల్లి నర్సయ్య, నల్లని ప్రభాకర్, ఉయ్యాల శ్రీనివాస్, రెడ్డిమల్ల కాంతయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ర్యాగ్ పిక్కర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**-ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌లలో పని చేస్తున్న ర్యాగ్ పిక్కర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. నగర పాలక సంస్థలో గత 24 సంవత్సరాలుగా డివిజన్‌లలో ఇంటింటికి చెత్త సేకరణ పేరుతో ర్యాగ్ పిక్కర్‌లు చాలీచాలని జీతాలతో దుర్భర జీవితాలు గడుపుతూ పని చేస్తున్నారన్నారు. ర్యాగ్ పిక్కర్స్‌కు ఉద్యోగ భద్రత, చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, వారికి సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ర్యాగ్ పిక్కర్స్ కార్మికులను వివిధ డివిజన్ లకు మార్చకుండా యథావిధిగా అవే డివిజన్‌లలో ఉంచాలని, వారికి కనీస వేతనాలు రూ.26 వేలు డిమాండ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ ఇప్పటికైనా తన తీరు మహిళా కార్మికుల పట్ల అసభ్యకరంగా మాట్లాడటం మార్చుకోకుంటే సస్పెండ్ అయ్యేంత వరకు పోరాడుతామని ఆయన హెచ్చరించారు. రామగుండం నగర పాలక సంస్థకు కమిషనర్‌ను నియమించే అర్హత నగర పాలక సంస్థకు లేదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నెండ్లు ఇన్‌చార్జ్ పాలనలో ఒకే అధికారిని కొనసాగిస్తారని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పుడున్న అధికారులు కేవలం అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు.. తప్ప ప్రజలకు పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. త్వరలో రామగుండం నగర పాలక సంస్థలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ప్రజల పక్షాన స్తంభింప చేస్తామని దినేష్ హెచ్చరించారు.

## ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి గులాబీ జెండా అండ

సారంగాపూర్ ప్రభాత వార్త :ఎప్పటికైన తెలంగాణ రాష్ట్రానికి గులాబీ జెండా అండ అని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పేర్కొన్నారు శనివారం సారంగాపూర్ మండల కేంద్రంలో బీఆరెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ అభివృద్ధి అంటే ప్రాంత అభివృద్ధి ఆ లేక మీ స్వంత అభివృద్ధ అని అన్నారు..పైసా లేదన్న సీఎం ప్రభుత్వం లో కోట్ల నిధులు ఎట్లా తెస్తారు అన్నారుపదేళ్లు అధికారం అనుభవించినపుడు బీర్ పూర్ పర్యాటక ప్రాంతమని యాది రాలేదా? అని అన్నారురోళ్లవాగుకు షెటర్ లు బిగించలేని అసమర్ధత ప్రభుత్వమా కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు95శాతంకు పై చిలుకు పనులు కేసీఆర్ గారి హయాంలోనే పూర్తి అయ్యాయి అని అన్నారురెండేళ్ల కాంగ్రెస్ పాలనలో షెటర్ లు బిగించలేని దౌర్భాగ్యమా? ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు..షెటర్ లు బిగించేదుకు పైసలు లేని వ్యక్తులు పర్యాటక ప్రాంతంగా బీర్ పూర్ ని ఎట్లా అభివృద్ధి చేస్తారు అని అన్నారుసారంగాపూర్ బీర్ పూర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం ఎమ్మెల్యే మానుకోవాలి అని అన్నారుకోట్ల నిధులను తెస్తున్నామని చెప్పి, అభివృద్ధి ముసుగులో షాడో కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తారని సీనియర్ నేతలే ఆరోపణలు చేస్తున్నారన్నారుబీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి కన్న, కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి పై ఎమ్మెల్యే శ్వేతాపత్రం విడుదల చెయ్యాలన్నారుగత ప్రభుత్వం చేపట్టిన పనులను పూర్తి చెయ్యడం గెలిచిన ఎమ్మెల్యే లు, ప్రభుత్వం బాధ్యత అని అన్నారుఆ బాధ్యత విస్మరించేలా వ్యవహరించడం సరికాదన్నారు కోనాపూర్ బ్రిడ్జి 5కోట్ల 50 లక్షలు మంజూరై, రెండేళ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారుపెంబట్ల పెద్దమ్మ ఆలయం కోటి 56 లక్షలు రోడ్డు పనులు, రంగపేట నుండి ఆలూరు రోడ్డు, ఒడ్డెర కాలానిలో 65లక్షలు పనులు ఎందుకు పూర్తి చెయ్యడం లేదన్నారు నిధులు లేని ప్రభుత్వం లో ఉండి నిధులు ఎట్లా తెస్తారో ప్రజలకు చెప్పాలన్నారుపదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు పర్యాటక ప్రాంతం చెయ్యలేదన్నారుమీ కమిషన్ లు, కాంట్రాక్ట్ ల కోసం ప్రజలను మభ్యపెట్టి బలిచేయకండన్నారుకాంగ్రెస్ లోకి వెళ్తేనే పైసలు వస్తాయని భ్రమాల్లో నెట్టే విధానం మానుకోవాలన్నారు..ఆరు గ్యారంటీల హామీ అడుగంటి పోయిందన్నారు..సీఎం రేవంత్ రెడ్డి మాటను తెలంగాణ సమాజం నమ్మే పరిస్థితి లేదన్నారుఎప్పటికైనా తెలంగాణ రాష్టానికి గులాబీ జెండా అండ అని అన్నారు మాజీ సీఎం కేసీఆర్ గారే శ్రీరామ రక్షా. అని అన్నారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తేలు రాజు, సాగి బీఆరెస్ సీనియర్ నాయకులు సత్యం రావు, ఆనంతుల గంగారెడ్డి, వోడ్నాల జగన్, బైరి మల్లేశం, సంబరి గంగాధర్, జలంధర్, రామానుజం, భాస్కర్ నాయక్, సుమన్ నాయక్, వంశీ, మర్రి గంగన్న, రాయమల్లు, శ్రీను, వంశీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చందుర్తి అక్టోబరు 25: ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఇటీవల బావిలో పడి మృతి చెందిన మట్టెల తిరుపతి కుటుంబానికి పూర్వ విద్యార్థులు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 2005 06 లో పదవ తరగతి వరకు తిరుపతి తో చదువుకున్న స్నేహితులు రూపాయలు 15 వేల నగదు తో పాటు 5000 విలువగల నిత్యవసర సరుకులను మృతుని తల్లిదండ్రులు దేవయ్య భాగ్యాలకు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండలంలో గంజాయి పట్టివేత

**-చాకచక్యంగా గంజాయి పట్టుకున్న ఎస్సై గుంగటి సతీష్**

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని వెల్గొండ గ్రామ శివారులో మోతే విగ్నేష్, 19 సంవత్సరాలు గ్రామం కమలాపూర్ ధర్మపురి మండలం మోతె ఇంద్రకిరణ్ 22 సంవత్సరాలు గ్రామం కమలాపూర్ ధర్మపురి మండలం అనే ఇద్దరు యువకులు గంజాయి తాగుతూ పట్టు బడడం జరిగింది. ఈ ఇద్దరు వ్యక్తుల నుంచి 80 గ్రాముల గంజాయి పట్టు కొని ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు బుగ్గారం మండలంలో గంజాయి తాగిన, అమ్మిన, కలిగి ఉన్న చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. గంజాయి గురించి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరుతున్నాం సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయి అన్నారు గుంగటి సతీష్ అన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన సదస్సు

మల్లాపూర్ ప్రభాతవార్త:



వరి కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మల్లాపూర్ మండల సింగల్ విండో కార్యాలయంలో శనివారం నిర్వహించారు. మల్లాపూర్ లో జిల్లా సహకార ఆడిట్ అధికారి మాదాసు సత్య నారాయణ ఆధ్యర్వలో మల్లాపూర్ మరియు ఇబ్రహీంపట్నం మండలం లోనిమల్లాపూర్ , సిర్పూర్, చిట్టపుర్, ముత్యంపెట్, ఇబ్రహీంపట్నం, యామాపూర్ ,తిమ్మాపూర్ సహకార సంఘాల కార్యదర్శులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ట్యాబు ఆపరేటర్ లతో వరి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ యమ్.డి నిజాముద్దీన్, సంఘ కార్యదర్శులు పాదం భూమేశ్, బొజ్జ రమేశ్, మామిడి రాజేశ్వర్, కొత్తపల్లి రవితేజ , పండుగ సంపత్ , నేమురి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిజ్ఞాన పరీక్షకు రాష్ట్ర స్థాయికి ఎంపికైన జూలపల్లి విద్యార్థులు

జూలపల్లి,ప్రభాతవార్త:

వైష్ణవ ఠాకూర్ ఫౌండేషన్,సేవా విభాగం అద్వర్యంలో రాష్ట్ర స్థాయి గో విజ్ఞాన పరీక్షల నిర్వహణలో భాగంగా మొదటి,రెండవ స్థాయి పరీక్షలు నిర్వహించగా ఈ పరీక్షల ద్వార పెద్దపల్లి జిల్లాలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి జూలపల్లి మండలం నుండి రెండు పాఠశాల లవిద్యార్థులు ఎంపికయ్యారు.తెలుకుంట ప్రాథమిక పాఠశాల నుండి తీగల మధుప్రియ,గుడిపెల్లి శాన్వి శ్రీ, జూలపల్లి మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాల నుండి గుమ్మడి హారిక,అంధే సహస్ర,నిశాంత్, మహిన్,కంపెల్లి సమత రాష్ట్ర స్థాయిలో నిర్వహించే గోవిజ్ఞాన పరీక్షకు ఎంపికయ్యారని తెలిపారు.రాష్ట్ర స్థాయి గోవిజ్ఞాన పరీక్ష ఈ నెల 26వ తేదీన నారాయణగూడ లోని కేశవా మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతాయని ఈ వివరాలు దాడీ ఐలయ్య,మంద మల్లేశం,చిమ్మల్ల భూమేష్‌లు తెలియజేశారు.

## మంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం అందుకున్న అలేఖ్య

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని రామలచ్చక్కపేట గ్రామానికి చెందిన పిల్లి అలేఖ్య మహిళ శిశు సంక్షేమ శాఖలో అంగన్వాడి సూపర్వైజర్ గ్రేడ్ 1 ఆఫీసర్‌గా ఇటీవల ఎంపిక య్యారు.కాగా హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ భవనంలో శనివారం మంత్రి సీతక్క చేతుల మీదుగా అలేఖ్య ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈసందర్భంగా అలేఖ్య ఉన్నతమైన ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్థులు, బంధువులు అభినందించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2023 లో పరీక్ష వ్రాయగా.. అది లీక్ అయితే మళ్లీ 2025 జనవరి లో వ్రాసి ఆగస్ట్ లో సెలక్షన్ లిస్ట్ పెట్టి,అపాయింట్మెంట్ కాపీ అందచేశారు.

## బస్‌లలో అగ్ని ప్రమాద ఘటనల నిర్మూలనకు అవగాహన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ఆర్టీసీ,ఇతర బస్‌లలో అగ్నిప్రమాదం ఘటన చోటుచేసుకుంటే,ప్రమాద నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి మెటుపల్లి ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఆవరణలో ఫైర్ సిబ్బంది శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆర్టీసీ సిబ్బందికి బస్సులో ఫైర్ ఆక్సిడెంట్ జరిగితే వాటి నుండి ఎలా రక్షి ంచు కోవాలో ఫైర్ సిబ్బంది శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో మెకానికల్ సూపర్వైజర్ చంద్రయ్య, రాములు, శేఖర్,సెక్యూరిటీ సిబ్బంది చరణ్,హనీఫ్,ఫైర్ సిబ్బంది వహిదుల్లా ఖాన్,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన సదస్సు

మల్లాపూర్ ప్రభాతవార్త:



వరి కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మల్లాపూర్ మండల సింగల్ విండో కార్యాలయంలో శనివారం నిర్వహించారు. మల్లాపూర్ లో జిల్లా సహకార ఆడిట్ అధికారి మాదాసు సత్య నారాయణ ఆధ్యర్వలో మల్లాపూర్ మరియు ఇబ్రహీంపట్నం మండలం లోనిమల్లాపూర్ , సిర్పూర్, చిట్టపుర్, ముత్యంపెట్, ఇబ్రహీంపట్నం, యామాపూర్ ,తిమ్మాపూర్ సహకార సంఘాల కార్యదర్శులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ట్యాబు ఆపరేటర్ లతో వరి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ యమ్.డి నిజాముద్దీన్, సంఘ కార్యదర్శులు పాదం భూమేశ్, బొజ్జ రమేశ్, మామిడి రాజేశ్వర్, కొత్తపల్లి రవితేజ , పండుగ సంపత్ , నేమురి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాకారుల దినోత్సవం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



కళాకారుల దినోత్సవం సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో వెల్లుల్లు గ్రామానికి చెందిన కళాకారుడు ప్రస్తుత ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ ను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ శనివారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దుబాయ్ లో మా గల్ఫ్ సంస్థ కార్మిక గీత ఆలాపనలో ఆన్లైన్ పాటల పోటీలో థర్డ్ సింగర్ అవార్డ్ బత్తిని రాజాగౌడ్ కు రావడం జిల్లాకే గర్వకారణమన్నారు.అలాగే గల్ఫ్ కార్మికుల సమస్యల పై గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ల దృష్టికి తీసుకొనిపోవడం,కార్మికులకు వివిధ రకాల సేవలు రాజా గౌడ్ చేయడం హర్షనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యస్ మల్లేష్, పి గంగాధరు, వి,సందీప్,రాజేష్, కె,కిరణ్ పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణధానంతో సమానం

**-డీఎస్పీ ఏ.రాములు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:






రక్తదానం ప్రాణధానంతో సమానమని మెటుపల్లి డీఎస్పీ ఏ.రాములు అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మెటుపల్లి పోలీసుల ఆధ్వర్యంలో పోలిస్ స్టేషన్ ఆవరణలో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ రాములు మాట్లాడుతూ..పోలీసుల త్యాగాలను, బలిదానాలను ప్రజలు గుర్తించాలని,శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు.రక్తదానం వల్ల అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి ఉపయోగపడేలా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ తెలిపారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారిని డీఎస్పీ అభినందించి,పండ్లను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో సిఐ అనిల్ కుమార్,ఎస్.ఐ కిరణ్ కుమార్, రాజునాయక్,ఇబ్రహీంపట్నం ఎస్.ఐ అనిల్,సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

**ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్అమృత్ 2.0 కు సిరిసిల్ల మున్సిపాలిటీ ఎంపివివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం**



సిరిసిల్ల బ్యూరో , అక్టోబర్ 25, ప్రభాతవార్తసిరిసిల్ల

మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. అమృత్ 2.వీ పథకం కింద సిరిసిల్ల మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ, జీఐఎస్ సాంకేతికత ఆధారంగా బేస్ మ్యాప్స్, ల్యాండ్ యూజ్ మ్యాప్స్, మాస్టర్ ప్లాన్‌లు, అర్బన్ జియోపోర్టల్ సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. వివిధ జిల్లా శాఖ అధికారులు సంబంధిత వివరాలు మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. వారం రోజుల్లోగా వివిధశాఖల జిల్లా అధికారులు సంబంధిత డేటా, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల వివరాలు అందజేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులం దరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జీ ఐ ఎస్ హబ్ డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డీ టీ సీ పీ వో వరంగల్ ఏడీ జ్యోతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీటీసీపీవో అన్సారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలపై అవగాహన కలిగిఉండాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మాదకద్రవ్యాల వినియోగం, నివారణపై ప్రతి విద్యార్థి అవగాహనతో ఉండాలని కమ్యూనిటీ ఎడ్యూకేటర్ జనార్ధన్ తెలిపారు. మండల కేంద్రములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం అధ్యక్షతన నశా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మిషన్ పరివర్తన మరియు జిల్లా వెల్ఫేర్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్ధన్ మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల అలవాట్లు వ్యక్తిగత, సామాజిక, కుటుంబ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ వాడకం శారీరకమానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు భవిష్యత్తును చీకట్లోకి నెడుతుందని హెచ్చరించారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రములోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఆరంభించారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రములోనే రైతులు విక్రయాలు జరిపి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 2400 రూ!! పొందాలని సూచించారు. కష్టపడి పండించిన మొక్క జొన్న పంటను దళారులకు అమ్మి మోసపోకూడదని తెలిపారు. మండల కేంద్రము నుండి శబరి వరకు పాదయాత్ర పూర్తి చేసిన రామచంద్రం ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. బస్ స్టాండ్ మధ్యలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టకూడదని దుకాణ దారులు విన్నవించగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆధునిక పద్దతిలో నిర్మాణం చేపట్టి నిర్వహణ చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు



భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రసాద్, మాజీ ఎంపిపి ఐలయ్య, మహిళా అధ్యక్షులు జ్యోతి, పుష్పలత, పసుల వెంకన్న, మామిడి సంజీవ్, మామిడి రాజు, నవీన్ రెడ్డి, విజయ్ గౌడ్, జమాల్, రాజేశం, వీరేశం పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెట్రోల్ బంక్ భేష్

**ఉపాధి కల్పించడం అభినందనీయంఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ కొనియాడారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇన్చార్జి కలెక్టర్ ను పలువురు దివ్యాంగులు శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తమకు జిల్లా అధికార యంత్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులో ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పెట్రోల్ బంక్ ఎక్కడ ఉందని? ఎంత మందికి ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు.



## జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఈనెల 29,30 తేదీలలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సి ఐ టి యు భాద్యులు సావనపెల్లి రాములు పిలుపునిచ్చారు. శనివారం ముస్కానిపేట గ్రామంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరి రక్షణ కోసం నిరంతరం పోరాటం చేయడం లక్ష ్య మన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ పెల్లి ప్రభాకర్, కనకయ్య, ఓరుగంటి తిరుపతి, మచ్చ స్వామి, రమేష్, రాజు, పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ సీజ్,కేసు నమోదు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



వాహనాల తనిఖీలలో భాగంగా అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ ను శనివారం పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు. కందికట్కూరు గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ స్థానిక తహసీల్దార్ ద్వారా కందికట్కూరుకు అనుమతి పొంది టోకెన్ తీసుకున్నాడని పేర్కొన్నారు. కానీ అనుమతి లేని ఇల్లంతకుంట గ్రామానికి ఇసుకను తరలిస్తుండగా తనిఖీల్లో భాగంగా ఇసుక కూపన్ పరిశీలించడముతో అక్రమం పడిందన్నారు. వెంటనే ట్రాక్టర్ ను సీజ్ చేసి డ్రైవర్ పబ్బతి శ్రీనివాస్, యజమాని దొమ్మాటి అజయ్ పై కేసు నమోదు చేశామని ఎస్ ఐ తెలిపారు.

## మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు**

రామన్నపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ం తునికలు, కొలతలలో వినియోగదారులను మోసానికి గురిచేస్తే ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షి ంచేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా తునికల, కొలతల అధికారి కె వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సాయి శ్రీనివాస, హరిహర పుత్ర రైస్ మిల్లులు, సిరిపురం, సర్నేనిగూడెం, వెల్లంకి, రామన్నపేట ఐకెపి, పి.ఎ.సిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలను, వేయింగ్ మిషన్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ధ్రువీకరించని బాట్లను, తరాజులను, తూకం యంత్రాలను ఎట్టి పరిస్థితులలో వినియోగించరాదని ఆయన సూచించారు. వినియోగదారులు ఏమరుపాటుగా ఉంటే మోసపోయే అవకాశం ఉందని, కొలతలు తూకాలు వేసే సందర్భంలో సిగ్గుపడకుండా, చూసి చూడనట్లుగా వ్యవహరించవద్దని ఆయన తెలిపారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు తూకంలో అనుమానం ఉంటే వేరే కాంటపైన తూకం వేసుకొని సరిచూసుకోవాలని, తేడాలుంటే నిగ్గదీసి అడగాలని, వెంటనే సంబంధిత తూనికలు, కొలతల అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. తామెప్పుడూ అందుబాటులోనే ఉంటామని ఆయన అన్నారు. ఆయన వెంట పి.ఎ.సిఎస్, ఐ.కె.పీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

.పరకాల అక్టోబర్ 25 (ప్రభాత వార్త )

పరకాల మున్సిపల్ 17వ వార్డు పరిధిలోని మల్లారెడ్డి పల్లి కాలానికి చెందిన సాంబరాజు రజినీకాంత్ ఇటీవల మృతి చెందగా నిరుపేద కుటుంబం కావడంతో శనివారం ఆ కుటుంబాన్ని 17వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి టిఆర్ఎస్ నేతలతో కలిసి పరామర్శించారు. మృతుని కుటుంబానికి యాభై కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ వార్డు పరదిలో పేద ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన తమ దృష్టికి తీసుకెళ్తే తోచిన సహాయం అందిస్తామన్నారు. మృతుని కుటుంబసభ్యులు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ చందుపట్ల నరసింహారెడ్డి, వార్డు కమిటీ సభ్యులు ఎంసాని అశోక్, రాయబారపు అనిల్, మహమ్మద్ అల్తాఫ్, ఎండి షాహిన్, ఎండి జరీన, నూగురి సారంగపాణి, రాస మల్ల రాజు, ప్రభాకర్, ఓర్సు మహేష్, జింకల వెంకటస్వామి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులతో భవిష్యత్తుతో చెలగాటం మాడితే ఊరుకునేది లేదు

-ప్రమాదానికి గురైన బాలుడి ఖర్చు ప్రభుత్వమే భరించాలి

-ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

-ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల ధరూర్ క్యాంప్ ఎస్సీ హాస్టల్లో అధికారుల నిరక్ష్యంతోనే విద్యుత్ హై పవర్ వచ్చి ప్రమాదం జరిగిందని హాస్టల్ సంఘటన నిరక్ష్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి అధికారులు తనలో తాము సతమతం అవుతున్నారని ఈ సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాలలో ధరూర్ ఎస్సీ హాస్టల్ ను శనివారం ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ధరూర్ క్యాంప్లో ఎస్సీ వసతి గృహంలో గురువారం ప్రమాదవశాత్తు విద్యుత్ హై పవర్ షాక్ తో మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన బొల్లె హిమేష్ చంద్ర గాయపడ్డాడు. సంఘటన స్థలానికి వెళ్ళిన సంఘటన వివరాలు తెలుసుకొని అధికారుల నిరక్ష్యం పరివేక్షణ లోపం వల్లే ఈ సంఘటన జరిగిందినీ,బాలునికి మెరుగైన వైద్యం అందించి ఖర్చు ప్రభుత్వమే భరించాలని అన్నారు.హాస్టల్ పైన హై పవర్ కేబుల్ సరఫరా ఉండడంతో ఈ ఘటన జరిగిందని తక్షణమే ఆ కరెంటు టవర్ ని తొలగించాలి లేదా హాస్టల్ ని అక్కడినుండి మరొక చోటకి తరలించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసి సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడడంతో అనేక అనర్ధాలుప్లాస్టిక్ బ్యాగ్‌లు నివారించాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:**




ప్లాస్టిక్ బ్యాగులు నివారించడానికి ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ప్రచారాలు చేసి రోగాలు దరిచేరకుండా చూడాలనిఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ పరిశుభ్రత అభివృద్ధి వైపు ముందుకు సాగుతున్న తరుణంలో ప్లాస్టిక్ బ్యాగులు నివారించకుంటే అనారోగ్యం తప్పదని ఎన్నిసార్లు చెప్పినా ప్రజలు అర్థం చేసుకోకుంటే ఇక ప్రమాదమేనని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ఆపి రోటరీ క్లబ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణ పరిశుభ్రతలో ప్రధాన పాత్రధారులైన సుమారు 300 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు శనివారం ఉదయం 5 గంటలకు మున్సిపల్ కార్యాలయం, ఎల్ వి ఆర్ షాపింగ్ మాల్, ప్రధాన వ్యాపారం కూడలి టవర్, అంగడి బజార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలలో జనపనార బ్యాగులను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, పాల్గొని ఈ బ్యాగులను పంపిణీ చేశారు.రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్య నిర్వహణ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ తో పాటు రోటరీ క్లబ్ అధ్యక్షుడు చారి, పూర్వ అధ్యక్షుడు టీవీ సూర్యం, సభ్యులు కాశీరావు తో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొడ్ల జగదీష్ మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రొటేరియన్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ఆపి అంతర్జాతీయ సంస్థ రోటరీ క్లబ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్య కార్మికులకు జనపనార బ్యాగులు పంపిణీ చేసి, వారి ద్వారా పట్టణ పరిశుభ్రత పట్ల ప్లాస్టిక్ బ్యాగుల నివారణ కోసం ప్రజలకు ఒక సందేశం ఇవ్వాలన్న ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా సామాజిక కార్యక్రమాలను పట్టణంలో చేపడుతున్న ఆపి, రోటరీ క్లబ్, స్వచ్ఛంద సంస్థలు ఆహ్లాదకరమైన పార్క్ నిర్మాణం, సత్య హరిశ్చంద్ర స్మశాన వాటిక, ప్రధాన వ్యాపార కూడలి టవర్ లాంటి ప్రాంతాల కూడళ్లు ఆధునికరించడంలో తమ వంతుగా భాగస్వామ్యం అయ్యామని వివరించారు.పట్టణంలో ప్రతి వార్డును ప్రధాన రోడ్లను ఆధునికరించడంలో అభివృద్ధి పరచడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న సందర్భంలో ప్రభుత్వానికి తోడుగా సచ్చేంద్ర సంస్థలు సహకరించడం ఎంతో అవసరమని అన్నారు ఈ నేపథ్యంలోనే ఆపి, రోటరీ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు పారిశుధ్యం ప్లాస్టిక్ రహిత సమాజం కార్యక్రమంలో భాగస్వాములతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు.

# మద్దతు ధరతో రైతులకు భరోసా

-ధాన్యము విక్రయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

-వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో

ఎమ్మెల్యే సత్యం, కలెక్టర్ సత్యప్రసాద్



**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ లు శనివారం రోజున ప్రారంభించారు. మండలంలోని పూడూరు, రామకృష్ణాపూర్ గ్రామాలలో పాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అదేవిధంగా కొడిమ్యాల, చెప్యాల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రైతులు తమ వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం ద్వారా అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకు వచ్చిన రైతులకు కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని తేమశాతం 17 ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. 2025 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన మద్దతు ధర క్వింటాల్ గ్రేడ్ ఏ రకానికి 2,389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు అందించాలని, రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు చేయాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. జిల్లాకు వర్ష సూచన ఉన్నందున రైతులు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్యాం ప్రసాద్, ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఎంపీడీవో స్వరూప, మండల వ్యవసాయ అధికారిని జ్యోతి, ఏపీఎం మల్లేశం, సీసీలు శ్రీనివాస్, స్వరూప, సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు, మాజీ సర్పంచ్ కొడిమ్యాల పిడుగు ప్రభాకర్ రెడ్డి, కెడీసీసీబీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపిరెడ్డి, నాయకులు భూషణ్ రెడ్డి, ముమ్మాడి స్వామి, కిషన్ రెడ్డి, సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

## -జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ భాద్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షర్హులేనని, జైలు శిక్ష,, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్దుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్దుల సంక్షేమ చట్టం అవగాహన ప్రచార పత్రిక లను ఆర్డీవో ఆవిష్కరించారు. అనంతరం వృద్ధుల కేసుల విచారణ నిర్వహించారు.సంరక్షణ చట్టం కింద పెట్టిన కేసులల్లో కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేటకు చెందిన కముటము మల్లయ్య, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మిబాయి, జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన ఆలకుంట ఎంకవ్వల కుమారులు, కోడళ్ళు, కూతుర్లను ఆర్డీవో విచారించారు. తమ కుమారుల నుంచి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు కౌన్సిలింగ్ అధికారి హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు. ఈ విచారణల్లో ఏ. వో. రవికాంత్,సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ ప్రతినిధులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెలముల ప్రకాష్ రావు, ఎఫ్.ఆర్.వో. కొండయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పద్మజ,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు

# పట్టణంలో మౌలిక వసతులు ఏర్పాటు

## -జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





పట్టణల అభివృద్ధి ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేశాడని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ మెప్మా కార్యాలయం లో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగిత్యాల పట్టణానికి 62.5 కోట్లు, రాయికల్ పట్టణానికి 15 కోట్లు నిధులు కేటాయించారని,జగిత్యాల రాయికల్ పట్టణం లో అత్యంత ప్రాధాన్యత ప్రకారం ప్రతిపాదనలు పంపాలించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.పట్టణంలో ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండి,దశాబ్ద కాలంగా లేదా 5 ఏండ్లుగా నివాసం ఉన్న ప్రాంతాల ప్రజలకు డ్రైనేజీ రహదారుల నిర్మాణం కోసం ప్రాధాన్యత ఇవ్వాలని,పట్టణంలో మోలిక సదుపాయాలు,స్మశాన వాటికలు,కరెంట్ పోల్స్,పార్కులు ,జిమ్ లు,మైదానాల అభివృద్ధి ,జగిత్యాల పట్టణంలో విలీన ప్రాంతాల్లో,అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం కాలనిలో ,టి ఆర్ నగర్ఇలా ప్రాధాన్యత ప్రకారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల రాయికల్ పట్టణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రాయికల్ మున్సిపల్ కమిషనర్ లు స్పందన మనోహర్ గౌడ్ డి ఈ ఆనంద్ ఎ ఓ మెప్మ శ్రీనివాస్ ఏ ఈ లు శరన్ అనిల్ లక్ష్మీ టి పి బి ఓ శ్రీకర్ వర్క్ ఇన్స్పెక్టర్ లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

## 80 యూనిట్ల రక్తం సేకరణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల (పీటీసీ)లో శనివారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వారి త్యాగాల వలనే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొన్నారు. పీటీసీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల అధికారులను సీపీ అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్, అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ, ఈ క్యాంపు ద్వారా సేకరించిన మొత్తం 80 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ బి. మోహన్, జి. విజయపాల్ రెడ్డి, సి.హెచ్. మల్లికార్జున్, బి గంగాధర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, రమేష్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీచైతన్య స్కాలర్ షిప్ పరీక్ష

### ఫీజు రాయితీతో కార్పోరేట్ విద్య

### శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

పదవతరగతి చదువుచున్న విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 100శాతం వరకు ఫీజు రాయితీతో కూడిన విద్యను, బహుమతులను అందించడానికి కరీంనగర్ శ్రీచైతన్యలో నవంబర్ 2న స్కాలర్షిప్ టెస్ట్ ను నిర్వహించుచున్నట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత యం. రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ప్రతిభ, ఆర్థిక స్థోమత సరిగా లేని పేద విద్యార్థులకు ఐఐటిజేఈఈ మెయిన్స్, నీట్ ఎప్సెట్ శిక్షణ తో పాటు ఇంటర్ విద్యను కార్పోరేట్ స్థాయిలో అందించాలని మంచి ఉద్దేశ్యంతో శ్రీచైతన్య విద్యాసంస్థ ద్వారా స్కాలర్ షిప్ టెస్ట్ ను నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ మార్కుల ఆధారంగా వందశాతం వరకు ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో మొదటి బహుమతి ల్యాప్ టాప్, 2 నుండి 10వ ర్యాంకు వరకు బహుమతులు టాబ్స్, రివార్డులు అందజేస్తామన్నారు. ఈ స్కాలర్ షిప్ టెస్ట్ ను విజయవంతం చేయడానికి తల్లిదండ్రులకు, స్కూల్ యజయాన్యం సహకరించాలని కొరారు. పరీక్షా కేంద్రాల వివరాలను నవంబర్ 1వ లేదా అంతకుముందే విద్యార్థులకు తెలియజేస్తారని తెలిపారు. అసక్తి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చనీ, మరిన్ని వివరాలకు 98485 87584, 99123 49038, 9000993705 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



## పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టంలో సమర్థవంతంగా అమలు చేయాలి..

### నెలవారీ నేర సమీక్ష సమావేశంలో సీపీ గౌష్ ఆలం ..

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పిటీషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను సమర్థవంతంగా అమలు చేయాలని సిపి గౌస్ ఆలం అధికారులకు సూచించారు. శనివారం కమిషనరేట్ కేంద్రంలో నెలవారి మేర సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం, సమావేశంలో పాల్గొన్న అధికారులకు కమీషనర్ గౌష్ ఆలం పలు కీలక సూచనలు చేశారు. పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సీసీసీ ద్వారా వచ్చే పిటిషన్లపై త్వరితగతిన విచారణ జరపాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శించి సిబ్బంది పనితీరును పర్యవేక్షి ంచాలన్నారు. ఎస్.హెచ్.ఓ.లు పోలీస్ స్టేషన్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డివిజన్‌ను సెక్టార్లు, సబ్‌సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఒక ఇన్‌ఛార్జ్‌ని నియమించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, మాదక ద్రవ్యాలు, అక్రమ ఇసుక రవాణా, పీ.డీ.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలన కోసం పాఠశాలలు, కళాశాలల్లో ఖియాంటీ డ్రగ్ కమిటీలనుఖి ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్‌లో అమలు చేస్తున్న ట్రాఫిక్ నివారణ చర్యలను అనుసరించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి , మాధవి , శ్రీనివాస్ , శ్రీనివాస్ జి, వేణుగోపాల్ , విజయకుమార్, వాసాల సతీష్ లతో పాటు ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్ తగిలి రైతులకు తీవ్ర గాయాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు వ్యవసాయ పనుల్లో భాగంగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడిన ఘటనకు సంబందించిన వివరాలు స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన మురికి హరీష్, మల్లం కుమారస్వామి అను ఇద్దరు రైతులు శనివారం రోజున వ్యవసాయ పనుల్లో భాగంగా పశుగ్రాసం తరలించే పనుల్లో ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో వెంటనే ఇద్దరు కింద పడిపోయారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని వెంటనే 108 సహాయం తో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు వారు



తెలిపారు. డాక్టర్లు తెలిపిన వివరాల ప్రకారం సదరు ఇద్దరు రైతుల పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం. పేద కుటుంబానికి చెందిన ఇద్దరు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ( ౧ా వ ం న్ ్థ ల ం కోరుతున్నారు.

# కరీంనగర్ వార్త

## ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలను ప్రారంభించిన అల్ఫోర్స్‌నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:




క్రీడలతో విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరడమే కాకుండా ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం భగత్ నగర్ లోని స్వదేష్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీలో కరీంనగర్ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, అకాడమీ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసినటువంటి అండర్ 19 బాల బాలికల ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎంపిక పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యారంగంతో పాటు క్రీడారంగంలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహం అందించాలన్నారు. క్రీడారంగంలో నైపుణ్యం పొందడానికి కావలసినటువంటి వనరులను సమకూర్చి వాటిలో నిష్ణాతులుగా చేయాలని సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇష్టమైనటువంటి క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు. క్రీడారంగా అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తుందని ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ అరుణ్ తేజ, పిఇటిలు పిడిలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో కెమిస్ట్రీ వీక్ సంబరాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

విద్యా రంగంలో రసాయన శాస్త్రానికి చాలా విశిష్టత ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో నిర్వహించిన సమా వేశానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రిన్సిపాల్ రచయిత డాక్టర్ కెప్టెన్ బి.మధు సూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రసా యన అణువులు అద్భుత రసాయన, భౌతిక ధర్మాలతో మన జీవనశైలిని



సులభతరం చేస్తున్నాయన్నారు. రసాయన శాస్త్రంలో అనేక పరమాణు అణువుల లోతుల్లో దాగిన రహస్యాలను అర్థం చేసుకోవాలని, ఆ విషయాలను చాలా సంగ్రహంగా, విశ్లేషణాత్మకంగా తెలుసుకున్నట్లయితే అనేక ఆవిష్కరణలకు బీజం వేయవచ్చని తెలిపారు. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి రసాయన శాస్త్రంలో నూతన అధ్యాయాలకు శ్రీకారం చుట్టారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, రసాయనశాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు..

## పుట్టల్లో పాలు పోసి, పూజలు చేసిన మహిళలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ప్రతియేట కార్తికమాసంలో వచ్చే పవిత్రమైన పర్వదినాలలో ఒకటైన నాగుల చవితి రోజున మహిళలు దేవాలయాలలో ఉన్న పాముల పుట్టలు, వ్యవసాయ బావుల వద్ద ఉన్న పాముల పుట్టలకు పుసుపు కుంకుమలతో అలంకరించి, జంట నాగదేవత విగ్రహాలకు ఆవుపాలతో అభిషేకాలు నిర్వహించారు. ఎక్కడ చూసిన హుజురాబాద్ సబ్ డివిజన్ పరిదిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలోని గ్రామాలలో మహిళలు ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం వరకు పుట్టల వద్ద పసుపు, కుంకుమలు వేసి పాలు పోసి, పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించే దృశ్యాలు కనిపించాయి. మనం ఇండ్లలో విగ్రహానికి నైవేద్యం పెట్టినప్పుడు దేవుడు ఆ ప్రసాదాన్ని కాకుండా మన భక్తిని భగవంతునిపై మనం చూపే ప్రేమను ఆయన స్వీకరిస్తాడు. అలాగే నాగుల చవితి రోజున భక్తులు పుట్టలో పాలు పోస్తే పాములు తాగకపోయిన నవ నాగదేవతలు మన భక్తిని సంతోషిస్తాయని, వేదాలు చెబుతున్నాయి. ఈ నాగుల చవితి పర్వదినాన నాగదేవతలకు పూజలు చేస్తే సకల శుభాలు కల్గుతాయని క్షేమంగా ఇంటిల్లిపాది ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో తుల తూగుతారని ప్రామాణిక గ్రంథాలలో వెల్లడిస్తున్నారు. ఏ మనిషికైన తన జీవితంలో నాగదోషలు, సర్ప భయాలు తొలగిపోతాయని స్త్రీలకు, పురుషులకు వివాహప్రాప్తి, సంతాన భాగ్యం కల్గుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం అందులో బాగంగానే జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర దేవాలయ ప్రాంగణం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం, అబాది జమ్మికుంటలోని మహాదేవుని ఆలయంతో పాటు హుజురాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, చెల్పూర్ శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో, సింగాపూర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వందలాది మహిళలు, పురుషులు పాముల పుట్టలలో పాలు పోసి ఘనంగా పూజలు నిర్వహించారు. మండలంలోని అనేక గ్రామాలలో దేవుని ఆలయాలలో ఉన్న పాముల పుట్ట వద్ద మహిళలు పుట్టలో పాలు పోసారు.






# రేవంత్ సర్కారు నిర్లక్ష్యం..

## గురుకులాలలో 110 మంది విద్యార్థులు మృత్యువాత ఇదిగో సాక్ష్యాలు..

### ఎమ్మెల్యే కౌశిక్, బిఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని గురుకులాల పాఠశాలలో రేవంత్ సర్కారు నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే 110 మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారని, దీనిపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని బిఆర్ఎస్ నేతలు హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, సీనియర్ నాయకలు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్‌లు శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థిని శ్రీవర్షిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన అన్ని వర్గాల ప్రజలను కలిచివేసిందన్నారు. ఇంత జరిగిన కాంగ్రెస్ సర్కారు వంగర సంఘటనపై స్పందించకపోవడం శోఛనీయమన్నారు. పాఠశాలలో ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ శ్రీవర్షితను మానసికంగా విపరితంగా టార్చర్ చేసారని కౌశిక్, ప్రవీణ్‌కుమార్‌లు ఆరోపించారు. విద్యార్థినీ శ్రీవర్షిత శుక్రవారం ఉదయం 6.30గంటలకు ఫోన్‌లో తల్లిదండ్రులతో మాట్లాడిందని, 7.30గంటలకు ఎలా సుసైడ్ చేసుకుందని వారు విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. శ్రీవర్షితను టార్చర్ చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. శ్రీవర్షిత మృతదేహాన్ని ట్రాక్టర్‌లో పోస్టుమార్టం తీసుకువెళ్తుంటే పాఠశాలలోని తోటి విద్యార్థులు వెక్కి వెక్కి ఏడ్చిన హృదయ విదారక సంఘటన మనస్సున్న ప్రతి ఒక్కరి గుండెలను తరుక్కుపోయేలా చేసిందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో ఈ రోజు వరకు కనీసం మౌళిక సదుపాయాల కల్పనలో పూర్తిగా విఫలమైందని, వర్షకాలం వచ్చిన గురుకులాలో పరిసరాల పరిశుభ్రత, రక్షిత మంచినీరు, వైద్య సదుపాయాలు అందించడంలో విఫలమైందన్నారు. వంగర గురుకుల పాఠశాలలో కట్టల పొయ్యి మీద వంటలు, బోరింగ్ నీటితో వారి నిత్యవసరమైన పనులు తీర్చుకుంటున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో మృతి చెందిన 110 మంది విద్యార్థుల మరణాలపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని కౌశిక్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లు డిమాండ్ చేసారు. దీనికి సంబంధించిన ఆధారాలు మీడియా చూపుతూ, ఇదిగో సాక్షాలు అంటూ వారు రేవంత్ సర్కార్‌కు సాక్షాలు చూపించారు. తక్షణమే శ్రీవర్షిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేసారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు, ఆయన సహాచర మంత్రులు, కాంట్రాక్టులు, పైసల కొట్లాటలతో కాలం వెల్లబుచ్చుతున్నారని, రాష్ట్ర మంత్రి నియోజకవర్గంలో విద్యార్థిని శ్రీవర్షిత మరణిస్తే ఇప్పటికి స్పందించకపోవడం సిగ్గుచేటని కౌశిక్‌రెడ్డి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లు తీవ్రంగా దుయ్యబట్టారు.




# వంగర ఘటనపై సమగ్ర దర్యాప్తుకు ఆధేశించాం..

## శవరాజకీయాలు వద్దు.. ఓడితల ప్రణవ్

## విద్యార్థినీ మృతి పట్ల తీవ్ర ద్రిగ్బాంతి.. కౌశిక్‌రెడ్డి తీరు మార్చుకోవాలి..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

శుక్రవారం నాడు భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీవర్షిత అనే 15సంవత్సరాల బాలిక ఆత్మహత్య చేసుకోవడం తనను తీవ్ర ద్రిగ్బాంతికి గురిచేసిందని, చాలా బాధకరమైన సంఘటన అని, ఈ ఘటనపై ఇప్పటికే రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమగ్ర విచారణకు ఆధేశించారని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నివేదిక రాగానే సంబంధిత వ్యక్తులపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రణవ్ స్పష్టం చేసారు. శ్రీవర్షిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ఆయన తెలియజేసారు. బాలిక మృతదేహాన్ని అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేసిన ధర్నా చూస్తే దాని శవరాజకీయం అంటారా..? లేక రాజకీయ లబ్ది అంటారా..? సభ్యసమాజం తలదించుకునేలా ఉందని ప్రణవ్ బాబు తీవ్రంగా దుయ్యబట్టారు. అమ్మాయి చనిపోయి పుట్టెడు దు:ఖంలో తల్లిదండ్రులు ఉంటే దాన్ని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అదునుగా తీసుకుని, పోస్టుమార్టం అయిన తర్వాత బాలిక మృతదేహాన్ని అంబేద్కర్ చౌరస్తాలో పెట్టి రాద్దాంతం చేయడం..? దర్నా అని దానికి ఒక మూసుగు వేయడం నిచమైన రాజకీయమని వాడిగా, వేడిగా ప్రణవ్‌బాబు సమావేశంలో దుయ్యబట్టారు. ఆనాడు ఓట్ల కోసం సెంటిమెంట్ వాడుకున్నాడని, ఇప్పుడు శవరాజకీయాలను కౌశిక్‌రెడ్డి చేస్తున్నాడని, ఇది సిగ్గుచేటైన చర్యఅని అన్నారు. కౌశిక్‌రెడ్డి లాంటి ఎమ్మెల్యేను తన జీవితంలో చూడలేదన్నారు. కౌశిక్‌రెడ్డి ఒక బాధ్యత గల ఎమ్మెల్యేగా అంతల సహాయం చేయాలని అనుకుంటే అధికారులతో మాట్లాడి, సహాయం చేయాలి కానీ, ఇలాంటి నీతి మాలిన రాజకీయాలు మంచివి కాదని

ప్రణవ్‌బాబు హితవు పలికారు.

**ఓటు చోరిపై.. కౌశిక్ అసత్యపు ప్రచారాలు మానుకో..**

ఓటు చోరి జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పలుమార్లు ప్రెస్‌మీట్‌లో అసత్య ఆరోపణలు చేసినందుకుగాను, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆయనకు గట్టిగా బుద్ధిచెప్పి చంప చెల్లుమనిపించిందని ప్రణవ్ బాబు అన్నారు. రాజకీయ లబ్ది కోసం అసత్యపు ఆరోపణలు చేయవద్దన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గత బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదే అపార్ట్‌మెంట్‌లో అవే ఓట్లు ఉన్నాయని, ఇప్పుడు చేర్పులు, మార్పులు ఎలాంటివి జరగలేదని, ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించడంతో బిఆర్ఎస్ నాయకులు తెల్ల మొహం వేసారని ప్రణవ్ బాబు దుయ్యబట్టారు. ఎదుటివారిపై బుదర చల్లడం, అసత్యపు ఆరోపణలు చేయడం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తాయని ఆ విషయంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆత్మవలోకనం చేసుకోవాలని కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు హితవు పలికారు.

**మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్‌బాబు..**

వంగర గురుకుల పాఠశాలలో శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డ శ్రీవర్షిత కుటుంబాన్ని శనివారం రాత్రి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్‌బాబు రాంపూర్ గ్రామానికి వెళ్లి పరామర్శించారు. జరిగిన సంఘటన ఆమె తల్లిదండ్రులను అనేక వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర న్యాయ విచారణకు అదేశించిందని, విచారణ అనంతరం బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రణవ్‌బాబు మృతురాలి కుటుంబీకులకు హామీ ఇచ్చారు. ఈ కుటుంబానికి జరిగిన లోటును ఎవరు తీర్చలేరని గుండె నిబ్బరతో ఉండాలని, ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని ప్రణవ్‌బాబు భరోసా ఇచ్చారు. అంతకుముందే వర్షిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొల్గూరి కిరణ్, సొల్లు బాబు, సందమల్ల నరేష్, సందమల్ల బాబు, సదానందం, పుల్ల రాధతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.





# రైతులు దళారుల చేతుల్లో మోసపోకండి...

## -- ఫ్యాక్స్ చైర్మన్

వీణవంక, ప్రభాత వార్త:

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు విక్రయించి మోసపోకుండా, రైతులు సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరలను పొందాలని ఫ్యాక్ చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి కోరారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఎలబాక, గంగారం, మామిడాల పల్లి, ఘన్ముకుల, బొంతుపల్లి, కోర్కల్, రెడ్డిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఫ్యాక్స్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై పాలకవర్గం, రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు నాణ్యమైన, తేమ లేని ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం మద్దతు ధరలను పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గాజుల మేరీ శ్యామ్‌సాన్, సిఈఓ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు రాంపెల్లి రాములు, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ దేవయ్య, సిఐటియు మండల అధ్యక్షుడు రవి యాదవ్, మధుసూదన్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, తిరుమల్, శ్రీనివాస్ రెడ్డి తో పాటు రైతులు పాల్గొన్నారు.

# కార్మికులను వేధింపులకు గురి చేయడం సరికాదు

**-మేనేజర్‌ను వెంటనే బదిలీ చేయాలి**

**-టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం ఒకే కుటుంబం.. ఒకే గమ్యం.. ఒకే లక్ష ్యం అని చెబుతూనే ఆచరణలో పెట్టడం లేదని, కార్మికులను అధికారులు వేధింపులకు గురి చేయడం సరికాదని టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య మాట్లాడారు. జిడికె 11ఎ గనిలో రక్షణ విషయంలో అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలనుంటూనే పని ప్రదేశాల్లో సరైన గాలి, నీరు, పని ముట్లు ఇవ్వకుండా కార్మికులను ఉత్పత్తి కోసం చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మికులను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిరచారు. మాట్లాడుతూ కార్మికులతో మంచి వాతావరణంలో పని చేయించాల్సిందిపోయి ఇన్‌ఫార్మర్లను పెట్టుకొని కార్మికులను వేధిస్తున్నారని, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజ మాన్యంకు తొత్తులుగా మారి కార్మికులను పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రమోషన్లలో కార్మికులకు అన్యాయం చేస్తూ యాక్టింగ్‌లు చేసే కార్మికులకు సంబంధిత అలవెన్సు చెల్లించకుండా అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ లాంగ్ స్టాండిరగ్‌లో ఉండి అక్కడే స్థిరంగా ఉంటున్న మేనేజర్‌ను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను వేధింపులకు గురిచేసే చర్యలను మానుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు పర్లపల్లి రవి, చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాస రావు, చల్ల రవీందర్ రెడ్డి, వాసర్ల జోసెఫ్, పల్లె సురేందర్, రెహమాన్, మీస రాజు, పులిపాక శంకర్, రాసమల్ల సందీప్, ఎండి.సలీం, తోట తిరుపతి తదితరులున్నారు.

# కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటుంది

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బిల్లుకు తీసుకువచ్చి కేంద్రానికి పంపిస్తే, కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆసిఫాబాద్ వెళ్తున్న సిపిఎం రాష్ట్ర బృందం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్‌కు గోదావరిఖని వద్ద సిపిఎం జిల్లా నాయకత్వం శనివారం స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లు అమలు జరగాలంటే రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి చేసి అమలు చేయించాలని లేకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల వాగ్దానం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని, రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగ ఖాళీలు ఉన్నాయో ప్రకటించి, వాటి భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని పేద ప్రజలు ఇళ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు చేసి గుడిసెలు వేసుకొని ఉన్నారని, వాళ్ళందరికీ పట్టాలు ఇస్తామని, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, ఆ హామీలు అమలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు టి.రాజారెడ్డి, ఎన్.బిక్షపతి,సిహెచ శైలజ గీట్ల లక్ష్మారెడ్డి తది తరులున్నారు.

## ట్రినిటిలో రక్తదాన శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాం త్‌రెడ్డి జన్మదినం సం దర్భంగా పెద్ద పల్లిలోని ట్రినిటీ ఇంజ నీరింగ్ కళాశాల అటా నమస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్ పెద్దపల్లి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు 34 మంది రక్తదానం చేశారు. అనంతరం కళాశాల అకాడమి డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణిగణేష్ మాట్లాడారు. రక్తదానం చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. అనంతరం దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి పంపిణీ చేసి, సంబు రాలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ మణి గణేషన్, ఎఒ సురేష్, రాజిరెడ్డి, చందు, ప్రభాకర్, పద్మిని, రాజు, చంద్రశేఖర్, అశోక్, లవన్, లావణ్య, లీనా తదితరులున్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సెలర్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పెద్దపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డిని పెద్దపల్లి పట్టణ మూడవ వార్డ్ మాజీ కౌన్సెలర్ లైశెట్టి బిక్షపతి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను దాసరి ప్రశాంత్ రెడ్డి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు

## చట్టాలపై అవగాహన అవసరం

**-ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కుంచాల సునీత**

**-గాయత్రిలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




చట్టాలపై అవగాహన అవసరమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కుంచాల సునీత అన్నారు. పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో న్యాయస్థానం చట్టాల అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగం, హక్కులు, న్యాయ వ్యవస్థ ప్రాముఖ్యతను, నేరాల శిక్ష కాల వ్యవధులను, సెక్షన్లను వివరణాత్మకంగా వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, ఎలాంటి కేసుల బారిన పడకూడదని, న్యాయవృత్తి పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధత, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డిడబ్ల్యూఓ మెంబర్ శ్యామల న్యాయవాదుల ఆధ్వర్యంలో డ్రగ్స్ విముక్తి ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కం సెక్రటరీ కే.స్వప్న రాణి, చీఫ్ లీగల్ ఎయిడు కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్, కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్, గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ కం లోక అదలాత్ మెంబర్ అల్లంకి రజనీ దేవి, ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయో గిస్తున్న టెక్నాలజీ గురించి, పౌరులు పొందాల్సిన సేవలు, డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాల గురించి, రిసెప్షన్, స్టేషన్ రైటర్, విహెచ్ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపరచు రూమ్, సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని, మోటర్ వాహనాల చట్టాల గురించి, వివిధ రకాల బందోబస్తు గురించి, సమాజంలో పోలీసుల పాత్ర, కర్తవ్యాలపై విద్యార్థులకు సమాచారం అందించారు. నేర నివారణలో పోలీసుల పాత్రను వివరించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరస్తులను ఫింగర్ ప్రింట్ విధానం ద్వారా గుర్తుపట్టే టెక్నాలజీ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అవగాహన కల్పించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 60వ డివిజన్ (పాత 48వ డివిజన్)లో ఎన్టీపీసీ సిఎస్ఆర్ 2కోట్ల నిధులతో చేపడుతున్న ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ పను లను, నూతన రోడ్డు నిర్మాణం పనులను కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, తాజా మాజీ కార్పొ రేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికా రులతోపాటు కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు సంపత్ రెడ్డి,ఉప్పు రామ్మూర్తి, ఇట్టపాక రాజయ్య, గోపాల్ రావు, కనకయ్య, రాజయ్య తదితరులున్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ వార్షికోత్సవ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్, పిజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థి తన వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ప్రతి వాలంటీర్‌కి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, పోకడ ఎంతో అవసరం అన్నారు. ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవరుచుకో వాలన్నారు. సభాధక్షులు, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కెజె కిషన్ ఓబ్రా మాట్లాడుతూ ద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గట్టి పునాది వేస్తుందని అన్నారు. వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు డాన్స్, స్కిట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:



రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో, సింగిల్ విండో, రుక్మాపూర్ కొలిమికుంట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకం రూ.2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 అందిస్తుందని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న రకాలకు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు. రైతులు తమ పంటను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, గన్ని సంచులు తదితర వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. .రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. సన్న రకం వడ్లు పండించే రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 500 ను బోనస్ గా ఇస్తుందన్నారు.రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ సింగల్ ఉండ చైర్మన్ మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ వైస్ చైర్మన్ మునగాల రాజేందర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సర్దార్ 150 యూనిటీ మార్చ్‌ను విజయవంతం చేయాలి

## పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, జగిత్యాల జిల్లా పరిపాలన శాఖ, మరియు ఎన్. ఎస్. ఎస్, ఎన్. సి. సి. సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న సర్దార్ 150 యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ ఆదేశించారు. శనివారం జగిత్యాల కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో కార్యక్రమ నిర్వహణపై సమావేశం నిర్వహించారు.అనంతరం సర్దార్150 యూనిటీ మార్చ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.సర్దార్ 150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, చురుగ్గా పాల్గొ నాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 31 ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ 150 యూనిటీ మార్చ్‌ను మేరా యువ భారత్ పోర్టల్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు



తెలిపారు.ఈ సమావేశంలో మేరా యువభారత్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం. వెంకట రాంబాబు, పి.డిఎస్పి జగిత్యాల్, డాక్టర్ కే. రవికుమార్ డివై ఎస్ఓ, డి. నాగభూషణం ప్రిన్సిపాల్ ఎస్ కే ఎన్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జగిత్యాల్, డాక్టర్ ఏ. శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ పి. రాజు ఎన్సిసి ఇంచార్జ్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ కే ఎన్ ఆర్ కాలేజ్, బి. హరిచరణ్రావు భారత్ స్కౌట్ సైడ్ గైడ్స్ అధికారి జగిత్యాల్ జిల్లా, పౌర సంబంధాల శాఖ తరఫున డి నరేష్ మరియు మేరా యువభారత్ ప్రోగ్రాం అధికారి బి. రవీందర్ లు పాల్గొన్నారు.

# గంగాధర పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

గంగాధర,ప్రభాత వార్త :



పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం రోజున గంగాదర మండలంలోని పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల మరియు మహాత్మా గాంధీ జ్యోతి బాపురావ్ పులే గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు పోలీసులు వారికి రెస్పాన్స్ స్టేషన్ హౌస్ ఆఫీసర్,లాకప్ కోర్ట్ రూమ్, కంప్యూటర్ రూమ్, విద్యార్థులకు చూపించడం జరిగింది పోలీసుల విధులు అధికారాలు ఇతర అంశాల గురించి విద్యార్థులకు తెల్పడం జరిగింది ఈ విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శించి చట్టంపై అవగాహన గురించి ప్రజలకు అందించే సేవలను ప్రత్యక్షంగా తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లచ్చయ్య,మల్లేశం,హెడ్ కానిస్టేబుల్ మొగులయ్య, భూమయ్య, శంకర్ రెడ్డి,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సైన్స్ మెటీరియల్ వితరణ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సైన్స్ మెటీరియల్ విద్యార్థుల కోసం వితరణగా అందజేశారు ఈ మేరకుచొప్పదండి పాఠశాలకు 15 వేల విలువగల సైన్స్ మెటీరియల్ రుక్మాపూర్ గ్రామస్తులు పూర్వ విద్యార్థి ముద్దసాని రాజేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు కు అందజేశారు అనంతరం ముద్దసాని రాజేందర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు తాను మొదటి నుండి మొదటి ర్యాంకు సాధిస్తూ ఉచిత విద్యను పొందానని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు తను అందజేసిన సైన్స్ మెటీరియల్ సద్వినియోగపరచుకోవాలని తెలియజేస్తూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కొరకు ఇంకా కృషి చేస్తానని ఆర్థిక సహాయం అందజేస్తానని తెలియజేశారు అనంతరం పాఠశాల సిబ్బంది ముద్దసాని రాజేందర్ నుశాలువాతో సన్మానించారు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మలపల్లి విద్యాసాగర్ రావు పసునూరి శ్రీధర్ గట్టు శ్రీవాణి సముద్రాల అంజయ్య సంగనభట్ల సురేందర్ మాధవరపు శారద బండపల్లి మల్లికార్జున్ సుంకే ఉమాదేవి జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ సిఆర్పి మామిడాల సురేందర్ సోషల్ వర్కర్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## జిల్లాస్థాయి క్రీడల్లో సత్తా చాటిన తాటిపల్లి గురుకుల విద్యార్థులు

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని తాటిపల్లి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈనెల 23, 24 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలలో సత్తా చాటి కబడ్డీ, వాలీబాల్ లోప్రథమ స్థానం, అథ్లెటిక్స్ లో 100 మీటర్లు 200 మీటర్లు షాట్ పుట్ నందు ప్రతిపాదించిన స్థానాలు సాధించారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, గురుకుల పాఠశాల చెందిన వ్యాయామ టీచర్ మధులిక కృషి వల్ల విద్యార్థులు పలు క్రీడలలో అత్యంత ప్రతిభ చూపి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతున్నారని తెలిపారు, ఈ సందర్భంగా క్రీడా పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయురాలను ప్రిన్సిపాల్ సన్మానించారు.

## జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మ్యాకల తిరుపతి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల తిరుపతి తెలంగాణ జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు ఈ



మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియామక ఉత్తర్వులను అందజేశారు మ్యాకల తిరుపతి తెలంగాణ జాగృ తిలో కరీంనగర్ జిల్లాలో గతంలో క్రియాశీలక పాత్రను నిర్వహించారు ఆరోగ్య విభాగంలో జిల్లా శాఖ అధ్యక్షునిగా చోప్పదండి నియోజకవర్గ అధ్యక్షునికి విధులను నిర్వర్తించి అధిష్టానం అభిమానాన్ని చురగొన్నారు ఆయన జాగృతికి అందించిన సేవలను అధిష్టానం గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాగృతి నిబంధనల మేరకు శక్తివంతం లేకుండా జాగ్రత్త అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అభివృద్ధి పనుల్లో భాగంగా నిధులు మంజూరు చేయడంతో మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన టిపిసిసి బీసీ సెల్ మాజీ కో ఆర్డినేటర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు ఈ మేరకు మండలం లోనికొలిమికుంట గ్రామం నుండి సైనిక్ స్కూల్ మీదుగా మల్లన్నపల్లె మల్లన్న గుట్ట వరకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ నుండి 3.30 కోట్ల రూపాయల నిధులతో బిటి రోడ్డు మంజూరు చేయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బీటీ రోడ్డుకు నిధుల మంజూరు చేయించడంతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సత్తు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఆకుల సురేష్, పోగుల రమేష్ నాయకుల ఏగోళ్లపు రాజు గౌడ్, చొక్కల్ల లక్ష్మణ్ తోట రాజన్న, సత్తు మోహన్, తుమ్మ ప్రశాంత్,గుడాల శ్రీనివాస్ పెరుమండ్ల వెంకట్రాజం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మున్నూరు కాపుల హక్కుల కోసం పోరాడుదాం

**-రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య**
**-మల్కపేటలో మున్నూరు కాపు సభ్యత్వ నమోదు కార్యక్రమం**

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:

మున్నూరు కాపుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదాం అని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండదేవ పిలుపునిచ్చారు. శనివారం శనివారం మండలంలోని మలకపేట గ్రామంలో మున్నూరు కాపు మండల సంఘం అధ్యక్షులు కచ్చకాయల బాలరాజు అధ్యక్షత సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిగా, ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు. మన కాపులు 18 శాతం ఉండగా, అధికారులు చేసిన నిరక్ష్యం వలన సర్వే లో 13 శాతం ఉన్నట్టుగా 5శాతం తక్కువ చేసి చూపించారన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అన్ని కులాల కంటే ఎక్కువ జనాభా కల్గిన కులం మన మున్నూరు కాపులే అన్నారు. ఈ సభ్యత్వ నమోదు లో మన కుల సభ్యులు అందరు పాల్గొని మన కుల బలం నిరూపించుకోవాల్సిందిగా పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మండలానికి సంఘ భవన నిర్మాణానికి స్థలం పల్లం సత్తాయ్య ఇచ్చినటువంటి భూమి వివాదంలో ఉన్నందున ఎవరితో ప్రాబ్లమ్ లేకుండా చేసి. అట్టి మండల సంఘ భవన నిర్మాణానికి కేంద్ర మంత్రి శ బండి సంజయ్ కుమార్ గారినుండి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ నుండి 20 లక్షల నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మల్కాపేట సంఘ భవనానికి కూడా నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమరయ్య, మున్నూరు కాపు యూత్ అధ్యక్షులు మారం కుమార్, నామాల పోశెట్టి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేల్పుల తిరుపతి, కోనరావుపేట మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు దండు





విష్ణు. ప్రధాన కార్యదర్శి తోట మల్లేశం, జిల్లా కమిటీ మెంబర్ కాసర్ల దేవేందర్, విద్యావంతుల వేదిక కార్యదర్శి వేల్పుల మహిపాల్, అన్ని గ్రామాల మున్నూరు కాపు అధ్యక్షులు వేల్పుల రాజయ్య. సాసాల గంగరాజు. సైన్ల నాగరాజు. మంతెన శ్రీనివాస్. వంగాల నారాయణ. మంద గంగాధర్. కొండాపురం మల్లన్న. బాధ వేణి కనకయ్య. సుంకరి రాజిరెడ్డి పటేల్, అరె మహేందర్, జంగిటి బుగ్గయ్య. నాగరాజు, వెంకన్న, పర్శ రాములు, సింగరయ్య, వెంకటేష్, దేవయ్య, ఆనందం, ఐలయ్య, చెంద్రయ్య, కుల సభ్యులు పాల్గొన్నారు.

# కాషాయ జెండా తొలగింపుపై బిజెపి నాయకుల నిరసన

ప్రభాతవార్త-కోనరావుపేట:

కాషాయ జెండాను తొలగింపు పై బిజెపి నాయకులు కొనరావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఎంపిడిఓ కార్యాలయం ముందు బైఠాయించారు అనంతరం ఎంపీడీవో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ ఎంపీడీవోకొనరావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఎంపిడిఓ కార్యాలయం ముందు బైటాయించిఅనంతరం ఎంపీడీవో తాసిల్దార్ కు వినతిపత్రంఅందజేశారుఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల కర్ బాలాజీ మాట్లాడుతూ. నాగారం పొట్టిగుట్ట పైన కాషాయ జెండాను దీపావళి రోజున తొలగించిన పంచాయతీ కార్యదర్శి అప్సానాను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. దీపావళి రోజు కాషాయజెండాను తొలగించడం పట్ల హిందువులను అవమానపరిచే విధంగా ఉందని ఆరోపించారు. కాషాయ జెండాను తొలగించిన కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని హిందూ వుల మనోభావాలను దెబ్బతీసే అధికారిని వెంటనే తొలగించి ఆమెపై కఠిన



చర్యలు తీసుకోవాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గొట్టే రామచంద్రం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ బైరగొని సురేష్ గౌడ్ పరుశురాములు రామ్ రెడ్డి మధు శ్రీనివాస్ తీగల జయశ్రీ జలంధర్ జింక వెంకటి తీగల రవీంద్ర గౌడ్ దాసరి దేవరాజు ముష్ణం శ్రీనివాస్ తిరుపతి మహేష్ అభిషేక్ లచ్చిరెడ్డి విజయ్ రమేష్ శేఖర్ తిరుపతి కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కొనరావుపేట ప్రభాతవార్త:



కోనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా యాస శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పత్కాల రత్నం, కార్యదర్శి గా మందాల అభిషేక్, ప్రధాన కార్యదర్శి గా బత్తుల దీపక్, కోశాధికారిగా అంగూరి శంకర్, సలహాదారుగా పత్కాల ప్రకాశం, యాస సదానందం, మాందాల లింబయ్య, మధునాల ముత్తయ్య, మాసం అర్జున్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు మాల మహానాడు మండల అధ్యక్షులు మాందాల శ్రీనివాస్ హాజరై కార్యవర్గాన్ని సన్మానించారు .ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు యాస శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మక ముంచి నా ఎన్నికకు సహకరించిన నా మాల సోదరులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకిచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్థానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ బాబు, భాస్కర్ ప్రమోద్ శంకర్ సదానందం కిషన్ రాజయ్య విల్సన్ ప్రవీణ్ సత్తయ్య మనోహర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త:



కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి బిఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం పరామర్శించారు. ధర్మారం లో మాజీ ఉపసర్పంచ్ తండ్రి భూమయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కనగర్తి లో వంగపల్లి దేవయ్య తల్లి వంగపల్లి లక్ష్మీనర్సవ్వ, సుద్దాలలో దొబ్బల కాంతయ్య తల్లి , సుంకరి రమేష్ తల్లి, అలాగే అంగన్వాడి ఆయా దొబ్బల మరియమ్మ ఇటీవల మృతి చెందగా బాధితుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ రామ్మోహన్ రావు, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్ సీనియర్, నాయకులు, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ లు వంశీకృష్ణ, గోపు పర్షరాములు, మాజీ ప్యాక్స్ వైస్ ఛైర్మన్ మహేష్, నాయకులు నాగుల రాజు, శ్రీనివాస్ గుప్తా, కొమ్ము ఎల్లయ్య గోపాల్ రావు, మాసం సుమన్, నాగరాజు, శివతేజ, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడుదాం

**ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల అవగాహన కార్యక్రమం**

కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త:




ప్రజలను పట్టి పిడిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టెందుకు ప్రతి ఒక్కరు పాటు పదాలన్నారు. శనివారం మండలంలోనిమండలంలోని కొలనూర్ (రాజన్న గొల్లపల్లి) మార్గదర్శి విద్య నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలు ప్లాస్టిక్ వాడకంపై వినూతన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి మాటలు, పాటల, నృత్యాల ద్వారా, వివిధ వేషధారణలు వేసుకొని వెళ్లి ప్లాస్టిక్ వాడకూడదని వాడితే దాని వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి మాట్లాడుతూ ప్రస్తుతం ప్లాస్టిక్ మన జీవితంలో ఒక ముఖ్య భాగం అయిపోయిందని, ఆహార పదార్థాలు నిలువ చేయడం నుండి అనేక ఇతర అవసరాలకు ప్లాస్టికు ను విస్తృతంగా ఉపయోగిస్తున్నారని అన్నారు. పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగడం తోపాటు భూగర్భ జలాలు కలుషితం కావడం, కాలువలు కూరుకుపోవడం, జంతువులు పక్షులు ప్లాస్టిక్ ను తినడం వల్ల ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్లాస్టిక్ సంచులకు బదులు వస్త్ర సంచులు ఉపయోగించాలన్నారు. ప్లాస్టికు ను తగ్గించి భవిష్యత్తు తరాలకు పర్యావరణాన్ని సురక్షితంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇన్ఛార్జి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈఓ

**- రాజన్న ప్రసాదం అందజేత**

వేములవాడ, ప్రభాతవార్త:




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్ ఛార్జి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్‌ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానం ఈఓ ఎల్ రమాదేవి కలెక్టరేట్‌లో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ ప్రసాదాన్ని అందజేసి, ఇన్ఛార్జి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్‌కు వివరించారు.

## కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈఓ

వేములవాడ, ప్రభాతవార్త:



దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.హరీష్‌ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఈఓ ఎల్. రమాదేవి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ బొగ్గులకుంటలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో కలిసి స్వామివారి శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వచనం అందజేశారు.

# మంథని పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం తప్పనిసరి

**-సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**
**-మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్**

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఏ చిన్న సమస్య అయినా వార్డు ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని లేదా నేరుగా మున్సిపల్ కార్యాలయంలో తెలిపి నను వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య గాని చెత్త చెదారం విషయంలో అదేవిధంగా వీధి దీపాల విషయంలో తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డ్రైనేజీ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వాటి నుండి ఎలాంటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొనకుండా చూస్తామని ఆయన అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరి తగతిన పూర్తి చేసే విధంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చూస్తామన్నారు. పట్టణంలోని ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా పట్టణ ప్రజలు పారిశుద్ధ సిబ్బందికి మున్సిపల్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజలు మున్సిపల్‌కి చెల్లించవలసిన పనులను సకాలంలో చెల్లించే విధంగా చూడాలని పన్ను వసులకు వచ్చే అధికారులకు పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# వరిలో విత్తనోత్పత్తి పట్ల రైతులకు అవగాహన

**వరి చిరు సంచుల క్షేత్రాలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు**

రామగిరి ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని వరి చిరు సంచుల క్షేత్రాలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శనివారం పరిశీలించారు.ఈ పరిశీలనలో భాగంగా వానాకాలం జూన్ మొదటి వారంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి రకాల ( కె.ఎన్.ఎమ్ 12510,కె.ఎన్.ఎమ్ 12368,కె.ఎన్.ఎమ్ 7715, కె.ఎన్.ఎమ్ 12472, కె.ఎమ్ 13555) విత్తనాలను గ్రామం లోని అభ్యుదయ రైతుకు కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్లా ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు.రైతులు ప్రతి సీజన్లో విత్తనాన్ని కొనకుండా వరి రకాన్ని అభివృద్ధి చేసుకొని విత్తనాలుగా వాడుకుంటే, విత్తన పెట్టుబడి మిగలడమే కాకుండ అధిక దిగుబడులు పొందవచ్చు అని డాక్టర్ ఏ. శ్రీనివాస్ ప్రధాన శాస్త్రవేత్త తెలిపారు.జిల్లా లో వరి ప్రధానమైన పంట ఈ ఏడు వరి పంటల కు తెగుళ్ల విస్తృతంగా వ్యాప్తి చెందాయని, వరి పంట గొలుసులు బయటకు వచ్చాక గింజ గట్టి పడకుండా తాలుపోయి తెల్లగా నిలబడిపోతుందని, ఆకులు



ఎర్రబారుతున్నాయని ఈ సమస్య వివిధ చీడపీడల ద్వారా ఏర్పడుతుందన్నారు.మన జిల్లా లో గత మాసం అధిక వర్షాలు కురవడం ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం మరియు అధిక యూరియా వాడడం వల్ల ఇట్టి చీడ పీడలు అన్ని పొలాలకు వ్యాప్తి చెందాయన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి రైతులకు పలు సూచనలతో పాటు వరిలో చీడపీడల పట్ల అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లా అందించిన వరి రకాలు వరిలో ఎండాకు తెగులు, సుడిదోమ, కనినల్లి ని తట్టుకున్నాయని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి వరి సాగు రైతులు పాల్గొన్నారు.


# మంథని పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం తప్పనిసరి

**-సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**
**-మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్**

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఏ చిన్న సమస్య అయినా వార్డు ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని లేదా నేరుగా మున్సిపల్ కార్యాలయంలో తెలిపినను వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య గాని చెత్త చెదారం విషయంలో అదేవిధంగా వీధి దీపాల విషయంలో తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డ్రైనేజీ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వాటి నుండి ఎలాంటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొనకుండా చూస్తామని ఆయన అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరి తగతిన పూర్తి చేసే విధంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేయించిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చూస్తామన్నారు. పట్టణంలోని ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా పట్టణ ప్రజలు పారిశుద్ధ సిబ్బందికి మున్సిపల్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజలు మున్సిపల్‌కి చెల్లించవలసిన పనులను సకాలంలో చెల్లించే విధంగా చూడాలని పన్ను వసులకు వచ్చే అధికారులకు పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.


# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెషర్ డే వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో ప్రిన్సిపాల్ కోట ఉష అధ్యక్షతన శనివారం ప్రెషర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దూరాలవాట్లకు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా సన్మార్గంలో ఉంటూ మంచిగా విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష మాట్లాడుతూ కళాశాలలో వసతులు సౌకర్యాలు ఉపయోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.



మంథని వార్త

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**-పుట్టలో పాలు పోసిన మహిళలు**

మంథని ప్రభాతవార్త:



నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలో మహిళలు భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలు పోశారు. పట్టణంలోని నాగుల సన్నిధిలోని పుట్ట వద్ద మహిళలు భారులు తీరి ఎంత భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోశారు అదేవిధంగా పట్టణంలోని బోయినిపేట లోని నాగులమ్మ దేవాలయంలో భక్తులు పాలు పోశారు. పోచమ్మ వాడ లోని శివ నాగేంద్ర స్వామి దేవాలయం వద్ద భక్తులు పాలు పోశారు. ఈ సందర్భంగా భక్తులకు పోచమ్మ వాడకు చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి సత్తయ్య ఆవుపాల తో పాటు అరటి పండ్లు భక్తులకు పంపిణీ చేశారు. రాత్రి వివిధ దేవాలయాల వద్ద భక్తులు భజనలు నిర్వహించారు.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:

డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణం కాకతీయ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు కో కరీకులర్



యాక్టివిటీలో భాగంగా డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలికి ముఖ్యఅతిథిగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సాగర్ పాల్గొని ప్రసంగించారు. డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల జోలికి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి, కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి, పోలీస్ ఉన్నత అధికారులు, కాకతీయ పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ సమావేశం

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం యూనియన్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయ నున్నట్లు ఆర్జి త్రీ బిఎంఎస్ నాయకులు ప్రసాద్ గౌడ్ తెలిపారు. డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పొన్నమనేని వేణుగోపాల్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండా రమాకాంత్ ఏబీకేఎంఎస్ ఆడిటర్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఎస్‌సిఎంకెఎస్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి పాల్గొంటున్నట్లు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యతో పాటు నూతన ఏరియా కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులు, కార్మిక బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి సమావేశం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట

గొల్లపల్లి, ప్రభాతవార్త:



పొలం బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని గొల్లపల్లి సెక్షన్ పరిధిలో ఇస్రాజ్పల్లి గ్రామంలో 100 కేవి నూతన డి టి ఆర్ ను ఏర్పాటు చేశారు. పొలం బాట కార్యక్రమంలో ఇశ్రాజపల్లి లో 16 వ్యవసాయ సేవలు గుర్తించినట్టు ఏడి వరుణ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన పంపుసెట్లు సర్వీస్ వైర్లను వినియోగించాలని అన్ని వ్యవసాయంలకు కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు బాక్సులకు బదులుగా ఫైబర్ స్టాటర్ బాక్స్ లో వాడుకోవాలన్నారు. అర్హత కలిగిన 5 హెచ్పి లోడ్ లకు 7.5 హెచ్పి కి పెంపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి ఏ ఇ కె.రాకేష్ కుమార్ , సబ్ ఇంజనీర్ ప్రవీణ్ , ఎస్ఎల్ఐ శ్రీ వెంకటరమణ ,ఎల్ఐశ్ దుబ్బ రాజం, ఎల్ ఏం లు, ఏఎల్ఎంలు ఇస్రాజ్పల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య


కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని ఐకేపి, ప్యాక్స్ ఆధ్వర్యంలో పల్లిమక్త, ధర్మారం,రామన్నపేట ,మల్కపేట, మర్తనపేట, నాగారం గ్రామాల్లో ఐకేపి, ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ వరలక్ష్మి తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎటువంటి దళారుల మోసపూరిత చర్యలకు లోనుకాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.రైతుల కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం వారికి న్యాయమైన మద్దతు ధర చెల్లించేలా చర్యలు చేపట్టిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ శాతం, చెల్లింపులు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడతాయని పేర్కొన్నారు. రైతులు సహకరించాలని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా మార్కెట్ కమిటీకి తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేదికారి శ్రీనివాస్, ఏపీవో సరస్వతి, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, నాయిని ప్రభాకర్ రెడ్డి,నాగభూషణం, నాయకులు కర్రోళ్ళ భాస్కర్, ఇప్ప రాములు, కుంట శ్రీనివాస్ పాకాల వినయ్ గౌడ్, జగిడి బాపురెడ్డి, అతికం శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఉపసర్పంచ్ అనిల్,ఎదురుగట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో అంగన్వాడి టీచర్ ఆత్మహత్య

చందుర్తి,అక్టోబర్25: ప్రభాతవార్త:



అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సనుగుల గ్రామానికి చెందిన గొట్టె పరిమళ (36) దేవుని తండా గ్రామంలో అంగన్వాడి ఉపా ధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తుంది.గత కొం తకాలంగా అనారోగ్యంతో కడుపునొప్పి బారిన పడిన పరిమళ కడుపునొప్పి సమస్య తీవ్రమవ్వడంతో మనస్థాపానికి గురై శనివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు చేసుకుంది.మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఇది ఇలా ఉండగా కుటుంబ సమస్యలు కూడా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి భర్త నరేష్, ఇద్దరు కుమారులు ఉన్నారు శవాన్ని పోస్టుమార్టంకు తరలించి చేసిన నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### -జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రకాష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశుసంవర్ధక, పశు వైద్య అధికారి డాక్టర్ బి ప్రకాష్ రైతులకు సూచించారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పశువైద్యాధికారి రవీందర్ ఆధ్వర్యంలో మండలంలోని చిలువకోడూరులో నిర్వహిస్తుండగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రకాష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశువులకు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. 250 పశువులకి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి ఎల్ ఓ రవీందర్, ఎల్ ఎస్ ఏ రాజశ్రీ, రవి, నిశాంత్, రమేష్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ హాస్టల్ తనిఖీ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మోడల్ స్కూల్ హాస్టల్‌ను శనివారం తాహసిల్దార్ ఎండి మజీద్, జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ అకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థినులను సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బంది సమన్వయంతో పని చేసుకుంటూ విద్యార్థినిలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కేర్ టేకర్ ను తాహసిల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ హాస్టల్ కేర్ టేకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందించి అండగా నేను ఉన్నా అంటూ మానవత్వం చాటుకున్నారు గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి. మండలంలోని వేణుగుమట్ల గ్రామానికి చెందిన ఓడ్నాల వినిత చిన్నతనం లోనే తల్లిదండ్రులను కోల్పోగా నానమ్మ పెంచి పెద్ద చేసింది ఇటీవల వినీతకు వివాహం నిశ్చయమై ఈనెల 30వ తేదీన వివాహం జరగనుండగా కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్థానికుల ద్వారా తెలుసుకున్న నిశాంత్ రెడ్డి నిరుపేద యువతి వివాహానికి అండగా నేనున్నానంటూ ముందుకు వచ్చి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అండగా ఉన్నప్పుడే నిజమైన మానవత్వం అనిపించుకుంటుందని అన్నారు.

# ధర్మపురి వార్త

## దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజు న కొనుగోలు కేంద్రాల ప్రారంభం. మండలంలోని గుంజపడుగు, అగ్గిమల్ల, గంగాదేవి పల్లె, రాఘవపట్నం, శ్రీరాముల పల్లె బిబిరాజ్ పల్లె, మల్లన్న పేట, నంది పల్లి, ఇశ్రారాజ్ పల్లి, గంగాపూర్, శకల, వెనుగుమట్ల, అబ్బాపూర్ గ్రామాలలో గొల్లపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి , సొసైటీ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ ఎంసి చైర్మన్ మాట్లాడుతూ దళారులకు ధాన్యాన్ని మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు. మద్దతు ధర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు , నాయకులు ,ఫాక్స్ సిబ్బంది బి. రామ్ సుధాకర్ రావు, వావిలాల పవన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక కార్తీక దీపోత్సవం ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త:



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక కార్తీక దీపోత్సవం ప్రారంభం అయ్యింది. శనివారం సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. రాజన్న దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల అధికారులు ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ హైదర్‌పల్లి గ్రామంలో శనివారం 3 తెల్ల జాతి పశువులకు 98 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది అనంతరం అధికారులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ క్రిమి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు విశాల్ నరేష్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ కట్ల శంకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

-వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి
-కొనుగోళ్లు, తేమ శాతం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలి
-జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త: కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఆధారంగా, నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూర్ లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె క్షేత్ర స్థాయిలో సందర్శించి, కేంద్రంలో రైతుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. 17 శాతం తేమ రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోళ్ళు ప్రారంభించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తప్పకుండా సందర్శించి, రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేస్తూ, అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్రంలోని రిజిస్టర్ లను పరిశీలించి, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా



చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని పేర్కొన్నారు. గ్రేడ్ ఏ రకానికి రూ. 2,389, కామన్ రకానికి రూ. 2,369 ధర ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. సన్న రకం ధాన్యం క్వింటాలుకు అదనంగా బోనస్ రూ.500 ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆర్డీఓ లు, తహశీల్దార్లు తప్పనిసరిగా తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాలశాఖ అధికారి చంద్రప్రకాష్, తహశీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏఓ మీర్జా ఫసాహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ అంబులెన్స్‌లను తీసి వేయించిన వైద్యులు

వార్త కథనానికి స్పందన

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త : మెట్ పల్లి ప్రభుత్వ సామాజిక



ఆసుపత్రిలో ప్రైవేట్ అంబులెన్స్ లకు అడ్డగా మారిందనే..! కథనం వార్త జాతీయ దినపత్రికలో శనివారం ప్రచురితమైన నేపథ్యంలో... ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు హాస్పిటల్ ఆవరణలో పార్కింగ్ చేసిన ప్రైవేట్ అంబులెన్స్‌లను తీసివేయించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ అంబులెన్స్‌లు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని వైద్యులు హెచ్చరించినట్లు తెలిసింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి ఎమర్జెన్సీ చికిత్స నిమిత్తం వచ్చిన వారికి సీరియస్ కండిషన్లో ఉంటే ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యులు, అలాగే ఆసుపత్రి సూపరిడెంట్ ప్రత్యేక చొరవచూపి ప్రభుత్వ అంబులెన్స్ లో మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి గాని కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు, అలాగే ఎంజీఎం వరంగల్ కు పంపించే ఏర్పాట్లు చేస్తే ఆసుపత్రికి వచ్చిన రోగులు ఆర్థికంగా నష్టం కల్గకుండా ఉంటారని, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు ప్రభాతవార్తతో తెలిపారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో నగరంలో 20 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని సిపి గౌష్ ఆలం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీలో కరీంనగర్ రన్నర్స్ , సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, డాక్టర్లు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మ తోటలోని పొన్నం కాంప్లెక్స్, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగింది. అనంతరం ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుని, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా



ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. కార్యక్రమ అనంతరం సీపీ ర్యాలీలో పాల్గొన్న సభ్యులకు అమరవీరుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న సభ్యులందరికీ సీపీ చేతుల మీదుగా మెడల్స్ అందించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసిపిలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, మాధవి, కమిషనరేట్ చెందిన ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. వీరితో పాటు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, కరీంనగర్ కమిషనరేట్ రన్నర్స్ , సైక్లిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్ పాసుల, డాక్టర్ అజయ్ ఖండల్, డాక్టర్ కిరణ్ లతో పాటు పాఠశాల విద్యార్థులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధరను పొందాలి

-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల ,ప్రభాతవార్త:



రైతుల పండించిన పంటను సేకరించి వారికి కని సమాధి ద్వారా అందించేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, శనివారం ఆయన మల్యాల మండలంలోని నూకపల్లి ,రామన్నపేట, మల్యాల లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల లో వరి ధాన్యంకు ఏ గ్రేడ్ రకానికి రూ, 2389, కామన్ గ్రేడ్ రకానికి రూ,2369 లను ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుంది అన్నారు, రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి 17 శాతంలో తేమ శాతం వచ్చేలా ధాన్యం ఆరబెట్టుకొని కేంద్రాలకు తరలించాలని సూచించారు, అధికారులు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు, అంతేకాకుండా ఎటువంటి రైతుల వద్ద కటింగ్, వసూళ్లకు పాల్పడరాదని పేర్కొన్నారు, కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, ఆర్డీవో మధుసూదన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి, ఎంపీడీవో స్వాతి, ఐకెపి ఏపిఎం దేవరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి , మాజీ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి, తిరుపతి ,ఆర్ ఐ తిరుపతి తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న హిమేష్‌ను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-మెరుగైన చికిత్స అందించాలి -ఎంతటి ఖర్చైనా పరవాలేదు
-అత్యవసర చికిత్సల నిమిత్తం ఐదు లక్షల మంజూరు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు హాస్టల్ విద్యార్థి హిమేష్ ను షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం సాయంత్రం పరామర్శించారు. చికిత్స పొందుతున్న హిమేష్ కు అందుతున్న వైద్య సేవలు గురించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిమేష్ కు మెరుగైన సేవలు అందించాలని, ఎంతటి ఖర్చైనా భరిస్తామని ఈ సందర్భంగా ఆసుపత్రి యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ పవన్ కుమార్ గోరుకంటి కి మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఇదిలా ఉండగా పిడుగుపాటుతో తీవ్ర గాయాల పాలైన హిమేష్ ను మెరుగైన చికిత్స కోసం మంత్రి ఆదేశంతో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చికిత్స కోసం ఆస్పత్రి కి తీసుకువచ్చిన వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం యాజమాన్యానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ 5 లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయం తెలిసిందే. జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ పిడుగుపాటు ప్రమాదంలో గాయపడటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హిమేష్ కు



అండగా ఉంటామని, కలత చెందవద్దని హిమేష్ తల్లి దండ్రులకు మంత్రి లక్ష్మణ్ ధైర్యం చెప్పారు. ఎస్సీడిడి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, హాస్పిటల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సర్వీసెస్) డాక్టర్ గోపీకృష్ణ, హైదరాబాద్ డిడి ప్రవీణ్ రెడ్డి, ఏడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# తిమ్మాపూర్ విద్యార్థినికి డాక్టరేట్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం,తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కట్కం చైతన్య కుమారి కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ను ప్రకటించారు. చైతన్య కుమారి కొంత కాలం నుండి ఆచార్య వల్లూరి రామచంద్రం మార్గదర్శకత్వంలో పబ్లిక్ పాలసీ మరియు ట్రైబల్ వెల్ఫేర్ ఏ స్టడీ ఆఫ్ టిడిపి ప్రోగ్రామ్స్ ఇన్ కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా అంశంపై పరిశోధన చేశారు. దాంతో ఆమెకు డాక్టరేట్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా చైతన్య కుమారుని స్థానిక విద్యావంతులు అభినందించారు.

## రిటైర్‌మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్.. వెంటనే చెల్లించాలి..

### భారీ ర్యాలీ ఎమ్మార్వోకు వినతి పత్రం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వంలోని పలు శాఖలలో ఉద్యోగులుగా పనిచేసి, రిటైర్‌మెంట్ అయిన వేలాది మంది ఉద్యోగులకు చట్టపరంగా రావల్సిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను వెంటనే అందజేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ హుజురాబాద్ మండల శాఖ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ పాషా ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణ పురవీదుల్లో భారీ ర్యాలీ నిర్వహించి, స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కనకయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా అసోసియేషన్ నాయకులు ఉస్మాన్ పాషా,




కొన్ని రాజిరెడ్డి, జయవర్ధన్, సారయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం రిటైర్ మెంట్ అయిన ఉద్యోగుల కుటుంబాలు అనేక విధాలుగా ఆర్థిక పరమైన అంశాలలో ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల పెళ్ళిళ్లు, నివాసాల నిర్మాణానికి చేతిలో చిల్లిగవ్వలేక అవస్తలకు గురవుతున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ప్రభుత్వ పరంగా రావల్సిన గ్రాట్యువిటీ, జనరల్ ప్రావిడెంట్ ఫండ్, గ్రూప్ ఇన్సూరెన్స్, కమ్యూటేషన్, సరండర్ లీవ్‌లు వంటి ఆర్థిక ప్రయోజనాలు ఇంత వరకు అందక, తమ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం నుండి రావల్సిన ఈ ప్రయోజనాలు అందకపోవడం వల్ల కుటుంబాలు అనారోగ్య సమస్యలతో చికిత్సకు సొమ్ములు లేక ఇక్కట్లకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేసారు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ బకాయిలు ఒక్కొక్క ఉద్యోగికి లక్షల్లో ఉన్నాయని నిదులు అందక అనేక మంది రైటైర్‌మెంట్ ఉద్యోగులు అప్పులపాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల పేరు చెప్పకుండా విశ్రాంత ఉద్యోగుల కష్టలను గుర్తించి, మానవత దృక్పథంతో యుద్ధ ప్రాతిపదికన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వచ్చేల మొత్తం విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. అనంతరం సుదీర్ఘమైన వినతి పత్రాన్ని తహసిల్దార్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రావులతో పాటు వందలమందికి పైగా రిటైర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శంభునిపల్లి శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఊరేగింపు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామంలో పురాతన హరి హర క్షేత్రం శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన సందర్భంగా ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. శంభునిపల్లిలో ఓరుగల్లు రాజులు నిర్మించినట్టుగా చెబుతున్న అతి పురాతన హరి హర క్షేత్రం శివాలయంలో గ్రామ ప్రజలందరూ ఏకమై ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో ఊరేగింపుగా మంగళ హారతులతో శివాలయానికి ధ్వజస్తంభాన్ని చేర్చారు. అనంతరం పురోహితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జలాధివాస కార్యక్రమంలో ప్రజలందరూ ధ్వజస్తంభంపై మంచినీరు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం రేపటి రోజున దాన్యాధివాసంతో కొనసాగనుంది. సోమవారం పుష్పాదివాసం, షయ్యాదివాసం అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఘట్టం పూర్తి కానుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## వసతి గృహాల సమస్యల పరిష్కారంకు తన వంతు సహకారం

### -- ఎంపిడివో హామీ

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా, తెలంగాణ మోడల్ స్కూల్, ఎంజెపి బాలికల వసతి గృహాలను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, ఈటల జనసేన నాయకులు గాజుల అవినాష్, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు వారు గుర్తించారు. నాన్ టీచింగ్ స్టాఫ్ తక్కువ సంఖ్యలో ఉన్నారని, ప్రహరీ గోడ ఎత్తును పెంచాలని విద్యార్థులు కోరినట్లు తెలిపారు. అదే విధంగా పడుకోవడానికి సరిపడ దార్మెంటరి లేక



విద్యార్థులు తెచ్చుకున్న దుప్పట్లు వేసుకుని పడుకుంటున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో కొన్ని నెలల నుండి బాత్ రూమ్ లు, నీటి వసతి సరిగా లేక పూర్తిగా వాడకంలో లేకుండా పోయాయని గుర్తించారు. పాఠశాల ముందు బయట వ్యక్తులు ద్విచక్ర వాహనాలతో హారన్ లు ఇస్తూ భయాందోళనకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని, దాన్ని అరికట్టాలని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు ఎవరు కూడా మానసిక ఒత్తిడికి గురికావొద్దని, పరీక్షలలో పాస్, ఫెయిల్ అనేది జీవితాన్ని నిర్దేశించేది కాదని, మనలో ఉన్న నైపుణ్యమే మనల్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, ఆత్మహత్య అనే విషయమే విద్యార్థుల మనుసులో రావద్దని, మీకు అండగా మేము ఉంటామని మనోధైర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎంపిడివో గుండె బాబు ను కలిసి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను వివరించడం జరిగింది. ఎంపిడివో గుండె బాబు స్పందించి, త్వరలోనే వసతి గృహాలలో బస చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాట్ల రాజేష్, పిల్లి వినయ్, కొలుగూరి హవిష్, శనిగరపు దినేష్, గణేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### -- వొడితల ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ రైతులకు సూచించారు. శనివారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ కు సంబంధించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని ప్రభుత్వం అంచనా వేసిందని, దానికి తగ్గట్టుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని, చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. వర్షాకాలానికి సంబంధించి టార్పాలిన్ కవర్లు, బార్దాన్ సంచులను సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే అధికారులకు సూచనలు చేశామని వివరించారు. సోమవారం నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతాయని, దానికి అనుకూలంగా మిల్లర్లతో కూడా మాట్లాడామని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని, దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం, రైతులు, హమాలీ సంఘం, ఉప్పల్ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్తీకమాస వన భోజన పోస్టర్ ఆవిష్కరణ

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహించబడుతోందని, ఈ కార్యక్రమం నవంబర్ 9వ తేది ఆదివారం ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



తెలంగాణ ప్రాంత అఖిలభారత పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం పిలుపునిచ్చారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటి హాలులో కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్పా శివ శంకర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్తీక మాస వనభోజన కార్యక్రమానికి హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆనందం, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, కన్వీనర్ గడ్డం భాస్కర్, కో కన్వీనర్ వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు పోరండ్ల రమేష్, వెంగళ వేణుగోపాల్, తుమ్మ శోభన్ బాబు, గైని సత్యనారాయణ, దాసి శంకరయ్య, ఆడెపు శ్రీకాంత్, మెండు రాంబాబు, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## సైబర్ భద్రత నేటి తరానికి అత్యంత అవసరం...

### -- ఎస్ఐ వీరభద్ర రావు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

సైబర్ భద్రత నేటి తరానికి అత్యంత అవసరం అని ఎస్ఐ వీరభద్ర రావు పేర్కొన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం నేటి డిజిటల్ యుగంలో యువత ఎక్కువగా ఆన్‌లైన్ ప్లాట్ ఫోరంలను వినియోగిస్తున్న నేపథ్యంలోవారిలో సైబర్ భద్రతపై అవగాహన పెంచడం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌జేడిప ఏ. గోపాల్, సబ్ ఇన్స్పెక్టర్ వీరభద్ర రావు హాజరయ్యారు. వారు విద్యార్థులకు సైబర్ నేరాల రకాలు, ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ మార్గాలు, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై వివరించారు. ఎస్ఐ వీరభద్ర రావు విద్యార్థులకు సూచిస్తూ, ఏదైనా అనుమానాస్పద సందేశం, లింక్ లేదా ఫోన్ కాల్ వచ్చినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, వ్యక్తిగత వివరాలు ఎప్పుడూ పంచుకోవద్దని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. మాధవి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో డిజిటల్ అవగాహన పెంపొందించడంలో సహకరిస్తాయని, సైబర్ భద్రత నేటి తరానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. జ్యోతి, సీనియర్ అధ్యాపకులు ఈ. శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు కవిత, శారద, చంద్రశేఖర్, సరోజ, కుమారస్వామి, శోభా దేవి, యామిని, సురేందర్ రెడ్డి తదితర బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

